DD9 వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం 18-03-2026

## మేడారంల గొర్రెల దుర్మరణంపై....
# బాద్యులెవరు?!!

- జాతర పరిసరాల్లో వ్యర్థాలు తొలగించక పోవడం,,,
- అధికారుల నిర్లక్ష్యంపై గొర్రెల సంఘం తీవ్రంగా ఆగ్రహం,,,
- మృతిచెందిన గొర్రెలకు పరిహా రం చెల్లించాలె..
- ఇప్పుడు గొర్రెలైనయి మరొక రోజు పశువు లైతయి..

11



డిడి9 వార్త టాస్క్ ఫోర్స్ విభాగం హైదరాబాద్



హిందూ సంప్రదాయాల్లో పవిత్ర నదిగా భావించే గోదావరి... భక్తులు ప్రేమగా "గోదారమ్మ" అని పిలిచే ఈ నది ఈరోజు అక్రమాల బారిన పడుతోంది. ఒకప్పుడు పుణ్యస్నానాలు, ఆధ్యాత్మికతకు ప్రతీకగా నిలిచిన గోదావరి నది గుండెల్లో ఇప్పుడు గునపాల పోటు పడుతోంది భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక డివిజన్ మణుగూరు లోని రామాంజరం రెవిన్యూ గ్రామంలో ఈ దారుణం చోటుచేసుకుంది.నదిని తల్లి లా భావించే ప్రజల కళ్ల ముందే కొందరు అక్రమార్కులు నాణ్య మైన ఇసుక కోసం ప్రొక్లైన్ తో నడి గోదావరిలో తవ్వకాలు సాగిస్తున్నారు. గోదావరిలో కిలోమీటర్ మేర రోడ్డు నిర్మించి ప్రభుత్వ భూముల్లో ఇసుక తీసి ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొడుతు భారీ వాహనాల ద్వారా ఇసుక ని తరలిస్తున్న పట్టించుకునే నాధుడు కరువయ్యారు

# గోదారమ్మ గుండెల్లో గునపాల పోటు...

## ప్రకృతిని పీడిస్తున్న ఇసుక మాఫియా..

2

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్ పైనే ఆశలన్నీ

అవినీతి అక్రమ దారుల పని పడతారా అందరిలానే సర్దుకుపోతారా? వేచి చూడాల్సిందే..

- దొరికిన చోటల్లా దోపిడి అడిగితే దౌర్జన్యం
- ఇసుక క్వారీలు కావవి అక్రమార్కులు డెన్ లు
- అసాంఘిక కార్యకలా పాలకు అడ్డాగా గోదావరి నది ఒడ్డు?
- అందుకే అక్కడకి వెళ్లేందుకు ఎవరికి అనుమతులు ఉండవు
- ప్రొక్లెయిన్ బకెట్లతో నది గర్భంలోనే తవ్వేస్తున్నారు
- అక్రమ సంపాదనకు అందరూ దాసోహమే
- అవినీతి సొమ్ము అందరికీ అందుతుంది
- రాజకీయ నాయకుల దగ్గర నుండి మైనింగ్ ఏడి,టీఎస్ఎండీసీ పిఓ వరకు అందరూ పాత్ర దారులే
- అందుకే ఏ ఒక్కరు స్పందించరు
- ప్రధాన సూత్రధారులు మైనింగ్ ఏడి,టీఎ స్ఎండిసి పిఓ లు
- లారీకి బిల్లు ఉంటే ఒక రేటు లేకుంటే మరో రేటు
- ఒక్కో లారీకి రూ.100 నుండి రూ.400 నేరుగా పిఓ జేబుల్లోకి? రూ.100 తన అనుచరుడికి

## ప్రజాపాలనప్రగతి.. కాటాపురంకు పురోగతి!!

- సబ్ టేషన్ లో 3,15 ఎం వి ఎ ట్రాన్స్ ఫార్మర్లు ఏర్పాటు...
- 99రోజులకార్యక్రమంలోవిద్యు త్ లోవోల్టేజ పరిష్కారం..
- ఈగ్రామానికి ప్రత్యేకంగాలోవొ ల్టేజిని అరికట్టుటకు...

9



## ఆశలపల్లకిలో ఆశాలు..!!

- ములుగుకలెక్టర్ కార్యాలయం ఎదుట బైఠాయించిన ఆశాలు
- మద్దతుపలికిన సి ఐ టి యు రాష్ట్ర, జిల్లా కమిటీలు...
- టెంటేసి ఆందోళనకు దిగిన ఆశావర్కర్లు..

11





# గోదారమ్మ గుండెల్లో గునపాల పోటు...

- ట్రాన్స్ఫర్ అయినా ఇక్కడే శిష్ట వేసింది పైసల కోసమేనని ప్రచారం
- విజిలెన్స్ శాఖ విజిట్ చేసేది కాసులకోసమేనా?
- అనుమతులు పట్టా భూముల్లో
- తీసేది మాత్రం ప్రభుత్వ భూముల్లో
- ప్రభుత్వ భూముల్లో ఇసుక తీస్తూ
- ప్రభుత్వానికి అమ్ముతున్న కేటుగాళ్లు
- డీసల్టేషన్ పేరుతో పొందిన అనుమతులన్నీ అడ్డదారిలోనే
- గిరిజన సొసైటీ పేరుకే నడిపేది మాత్రం రైజింగ్ కాంట్రాక్టర్లు
- నాణ్యమైన ఇసుక కోసం అడ్డదారిలో బరి తెగింపు
- ఏకంగా గోదావరి నదిలోనే రోడ్డు వేసేరు
- కొత్తగా వచ్చిన కలెక్టర్ అంకిత్ పైనే ఆశలన్నీ
- అవినీతి అక్రమ దారుల పనిపడతారా?
- అందరిలానే సర్దుకుపోతారా వేచి చూడాల్సిందే..

డిడి9 వార్త టాస్క్ ఫోర్స్ విభాగం
హైదరాబాద్

ఏజెన్సీ ప్రాంతంలో ఇసుక అనేది అధికారం ఉన్న ప్రతి ఒక్కరికి కల్ప తరువుగా మారిపోయింది.అందులో ముఖ్యంగా ప్రభుత్వ ఉద్యోగుల్లో కొందరు అక్రమార్జన కోసం ఉద్యోగాన్ని కూడా పనంగా పెట్టి ఎంత వరకు దండుకోవాలో అంతవరకు దండుకుంటున్నారు.దీపం ఉన్నప్పుడే ఇల్లు సక్కబెట్టుకోవాలి అనే నానుడి సామెత వీరికి బాగా వంటపట్టినట్టుంది.అందుకే ఉద్యోగం లో వచ్చే పారితోషికానికి పది రెట్లు సంపాదించుకోవచ్చు,ఉద్యోగం ఉంటే ఏం...పోతే ఏం...అని అక్రమార్కులతో చేతులు కలిపి ఇసుకాసురులకు చేదోడు వాదోడుగా ఉంటూ చేయని అవినీతి పని లేదు.అంతే కాదు ఉద్యోగం లో ఉన్నప్పుడు సాధారణ జీవితం గడిపిన సదరు ఉద్యోగులు ఇప్పుడు విలాసవంతమైన జీవితానికి అలవాటు పడి అక్రమ సంపాదన కోసం అడ్డమైన పనులు చేస్తున్నారు అంటా ఇసుక అక్రమ వ్యాపారం నడవక పోతే తట్టుకోలేనంత స్థాయిలోకి వెళ్లారు అంటే అర్థంచేసుకోవచ్చు ఏలాంటి పరిస్థితి సంభవించిందో అంతేకాదు గోదావరి లోని ఇసుక ప్రకృతి సంపదను కాపాడాల్సిన మైనింగ్ ఏడి టీఎస్ఎండిసి పిఓ లే అక్రమాలకు కేరాఫ్ అడ్రస్ గా మారిపోయారని ఆరోపణలు జిల్లా మొత్తం చక్కర్లు కొడుతున్నాయి అంతేకాదు లారీల వద్ద నుండి కూడా వసూళ్లకు పాల్పడుతున్నారనే విమర్శలు ఉన్నాయి బిల్లు ఉంటే ఒక రేటు లేకుంటే మరొక రేటు సుమారు రూ.100 నుండి రూ.500 నేరుగా టిఎస్ఎండిసి పిఓ జేబుల్లోకి వెళ్లాల్సిందేనంటా తన అనుచరుడికి రూ.100 చెల్లించాల్సిందే అని లారీ డ్రైవర్ వాపోతున్నారు.ఇసుక ర్యాంపుల మీద కోట్ల రూపాయలు ఆదాయం అక్రమార్గంలో వస్తున్నాయి అనే ఆరోపణలు ఉన్నాయి అందుకే ట్రాన్స్ఫర్ అయిన వెళ్లకుండా అక్రమ సంపాదన మీద ఉన్న మక్కువ తో ఇక్కడే శిష్ట వేశారంటూ వస్తున్న ఆరోపణలకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పిఓ నే సమాధానం చెప్పాలి.ఇసుక ర్యాంపులలో కొన్ని డీసల్టేషన్ లో నడుస్తుండగా డీసల్టేషన్ లో టిప్పర్ ల ద్వారా స్టాక్ యార్డ్ కి ఇసుక తరలిస్తే అక్కడ నుండి పెద్ద వాహనాలతో భయటకి వెళ్తాయి అలాంటిది నేరుగా భారీ వాహనాలు గోదావరిలోనికి తరలిస్తున్న అడిగేవారు లేకుండా పోయారు డిసల్టేషన్ పేరుతో పొందిన అనుమతులు అన్నీ అడ్డదారిలో తెచ్చినవి అనే విమర్శలు సైతం బలంగా వినిపిస్తున్నాయి.మైనింగ్ ఏడి,టీఎస్ఎండీసీ పిఓ,రైజింగ్ కాంట్రాక్టర్లు వద్ద ఇసుక వ్యాపారంలో వచ్చిన అక్రమ సంపాదన కోట్లకి కోట్లు నల్లధనం మూలుగు తున్నట్లు ఆరోపణలు వినపడు తున్నాయి ఏసీబీ అధికారులు దృష్టి సారించి ఆరోపణలు ఎదుర్కొంటున్నా అధికారుల పై నిఘా పెట్టాల్సిన అవసరంఎంతైనా ఉంది .విజిలెన్స్ శాఖ సైతం తూ తూ మంత్రంగా పర్యవేక్షణలు అందిన కాడికి అందుకుని వెళ్తు న్నారు తప్ప జరుగుతున్న అవినీతి అక్రమాలను వెలికితీసి చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు అని అంటున్నారు నిపుణులు.ఇసుక మాఫియా చేస్తున్న అరాచకాలు రోజు రోజు కి పెట్రేగిపోతున్నాయి ఇసుక క్వారీలను అక్రమార్కులు డెన్ లాగా ఏర్పరచుకుని అనేక అసాంఘిక కార్యకలాపాలు చేపడుతున్నారని విమర్శలు ఉన్నాయి అందుకే అక్కడకి ఎవరు వెళ్లిన అనుమతి లేదంటారు లోపలకి వెళ్లకుండా ప్రైవేట్ సైన్యాన్ని ఎర్పరచుకుని దౌర్జన్యానికి సైతం దిగిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి అని కొంతమంది మీద దాడి కూడా చేసినట్లు ప్రాంత వాసులు చెబుతున్నారు.పోలీస్ అధికారులు సైతం ఈ ఇసుక ర్యాంపుల మీద నిఘా పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రాంత వాసులు వాపోతున్నారు.అక్రమార్కులు ఇసుక వ్యాపారంలో కోట్లు గడించి చేయాల్సిన వ్యాపారం అంత చేసేసి అడవులు రోడ్లు చివరికి నదిని కూడా నాశనం చేసేశారు.మన తరువాత తరం నదుల్లో ఇసుక ఉండేదంటే "అప్పుడు మన పూర్వీకులు అవినీతి అక్రమాలకు పాల్పడి ధనార్జనే ధ్యేయంగా ఇసుక తీసి గోదావరి అమ్మ గుండెలని చీల్చేయడంతో ఈ రోజు మనకి ఈ దుస్థితి"అని కథలు కథలు గా చెప్పుకోక తప్పదు మరి రామాంజరం రెవిన్యూ గ్రామం ఇసుక క్వారీ అక్రమాలకు వేదికగా నిలిచింది ఈ డివిజన్ పరిధిలో ఉన్నటువంటి ఇసుక ర్యాంపులు నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్నార నేది జగమెరిగిన సత్యం అయిన ఎవరు నోరు మెదపరు చర్యలు తీసుకోరు గోదావరి పరివాహక ప్రాంతాలలో పట్టా భూములలో ఇసుక మేటలు తొలగిస్తే అట్టి రైతు భూమి పంటకు అనుకూలంగా మారుతుంది అని సదుద్దేశంతో ప్రభుత్వం ఇసుక మేటలు తొలగించుటకు అనుమతులు ఇస్తుంది కానీ గత 15 సంవత్సరాలుగా పినపాక నియోజకవర్గం లో వందలాది ఎకరాల పట్టా భూముల పేరుతో అనుమతులు పొంది ప్రభుత్వ భూమి లో నడిగోదారులు ఇసుకదిస్తూ బినామీ కాంట్రాక్టర్లు కోట్ల రూపాయలు ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు.ప్రభుత్వ అధికారులు వారి స్వలాభం కోసం నేటికీ పట్టా భూముల పేరుతో ఇసుక మేటలు తొలగించుటకు అనుమతులు ఇస్తూనే ఉన్నారు.ఇప్పటివరకు పినపాక నియోజక వర్గం లో వందల ఎకరాలలో అనుమతులు పొంది ప్రభుత్వ భూమిలో ఇసుక తీస్తున్న టిఎస్ఎండిసి పిఓ పట్టించుకున్న దాఖలాలు లేవు అని ప్రాంత వాసులు అంటున్నారు.దీంతో అక్రమార్కులకు పిఓ సహకారం పెద్ద ఎత్తున ఉందనే విమర్శలు బలంగా ఉన్నాయి లేదంటే అక్రమార్కులు గోదావరిలో రోడ్డు వేయడం ఏంటి ఆ రోడ్డులో భారీ యంత్రాలు వెళ్లి ఒక కిలోమీటర్ మేర గోదావరి నడి మధ్యలో ఇసుక తవ్వకాలు జరుగుతున్నాయి అంటే అక్రమార్కులు ఎంతటికీ భరితెగించారో అర్థం చేసుకోవచ్చు ప్రభుత్వ అధికారులు కనుసన్నల్లోనే ఈ దందా కొనసాగుతుంది అని ఆరోపణలు వినిపిస్తున్నాయి దీంతో వీరి వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగు తోంది అయినా ఏ అధికారి ఇప్పటివరకు పట్టా భూములు తీస్తున్నారా ప్రభుత్వ భూములు తీస్తున్నారా అని పరిశీలించిన దాఖలాలు లేవు, ప్రభుత్వ అధికారులకు ఆదాయం వస్తుందని ఉద్దేశ్యంతో ప్రభుత్వ భూముల్లో ఇసుకదిస్తూ ప్రభుత్వానికి అమ్ముతున్న ఘనులు మాత్రం ఎంచక్కా కాపాడుకుంటున్నారు. పేరుకే గిరిజన ఇసుక సొసైటీ లు నడిపేది మాత్రం రైజింగ్ కాంట్రాక్టర్లని చిన్న పిల్లవాడిని అడిగిన చెప్తాడు కానీ టిఎస్ఎండిసి పిఓ కి మాత్రం తెలియదు అందుకే ఎవరీ మీద చర్యలు తీసుకోరని స్థానికులు అంటున్నారు. చివరికి సొసైటీ పేరుతో నడుపుతున్నది అక్రమమే అని తెలిసిన చర్యలు తీసుకునే అధికారి లేకపోవడం విశేషం. కొత్తగా వచ్చిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్ పైననే ఆశలన్నీ పెట్టుకున్నట్లుగా ప్రాంత వాసులు చెబుతున్నారు. అనధికారంగా అక్రమంగా తవ్వకాలు చేపట్టిన వ్యక్తుల పైన రీచ్ లపైన చర్యలు తీసుకుని గోదావరి నదిని కాపాడాలని,అక్రమ వ్యాపారంలో తలదూర్చిన అధికారుల పై వేటు వేయాలని ప్రాంత వాసులు ముక్త కంఠంతో కోరుతున్నారు

# ఎస్సీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో రుణాల మంజూరు కి దరఖాస్తులు

- **ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ధర్మా నాయక్**

**డీ డీ 9 వార్త , ములుగు :**

రాష్ట్ర మేనేజింగ్ డైరెక్టర్ హైదరాబాదు గారు, తెలంగాణా రాష్ట్ర షెడ్యూల్డ్ కులముల సహకార అభివృద్ధి సంస్థ హైదరాబాద్ 202526 ఆర్థిక సంIIన కు గాను వార్షిక ప్రణాళిక అమలు చేయుటకు మార్గదర్శకాలు జారీ చేసినారు. అందుకు అనుగునగా స్వయం ఉపాది పథకము క్రింద మరియు వ్యక్తి గత ఋణముల మంజూరి కొరకు కొత్తగా అర్హులయిన వారి నుండి దరఖాస్తులను తేది: 17032026 నుండి తేది: 24032026 లోపు ఆన్లైన్ లో మాత్రమే నమోదుచేసుకోనుటకు ఆహ్వానించడమైనది.

కావున, ములుగుజిల్లా లోని అన్ని మండలాల పరిది లోని షెడ్యూల్డ్ కులములకు చెందిన అభ్యర్ధులు స్వయం ఉపాధి పథకం క్రింద బ్యాంకుల అనుసందానముతో మాత్రమే ఋణములు పొందుట ఆన్లైన్ లో మాత్రమే దరఖాస్తులు నమోదుచేసుకోనుటకు అవకాశమును కల్పించినట్లు శ్రీయుత జిల్లా కలెక్టర్/అధ్యక్షులు, జిల్లా షెడ్యూల్డ్ కులాల సేవా సహకార అభివృద్ధి సంఘం లి.,ములుగు జిల్లా గారు తెలియజేసినారు. అభ్యర్ధులు వ్యవసాయేతర ఋణములు పొందుటకు వయస్సు 21 నుండి 50 సంవత్సరములు వరకు , వ్యవసాయ ఆధారిత ఋణ పథకములకు వయస్సు 21 నుండి 60 సంవత్సరముల వరకు మరియు శిక్షణ నైపుణ్యము పథకములకు వయస్సు 18 నుండి 45 సంవత్సరములు, వేతన ఉపాది కొరకు వయస్సు 18 నుండి 35 సంవత్సరములు కలిగి వున్నవారు మాత్రమే మీసేవ మరియు ఆన్లైన్ సెంటర్ ద్వారా వెబ్ సైట్ నందు నమోదు చేసుకోగలరని తెలియపరచనైనది.

గమనిక :ఈక్రింద పేర్కొనబడిన నియమనిబందనలు కలిగిన వారు మాత్రమే అర్హులు:

1. వార్షిక ఆదాయము 1,50,000/ (గ్రామీణ ప్రాంతాల వారికి) మరియు రూ. 2,00,000/(పట్టణ ప్రాంతముల వారికి) మించకుండా మీ సేవ దృవికరించిన పత్రాలు(ఈ సంవత్సరము) కలిగిఉండాలి. ఆధార్ కార్డు, రేషన్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రము, ఆదాయ ధ్రువీకరణ పత్రం
2. గత 5 సంవత్సరములలో యస్.సి కార్పోరేషన్ ద్వారా లబ్దిపొందిన కుంటుంబాలు అనర్హులు.
3. దళిత బంధు పథకం ద్వారా లబ్దిపొందిన కుంటుంబాలు అనర్హులు
4. రెండు చక్రములు మరియు మూడు చక్రములు



వాహనముల కొరకు దరఖాస్తు చేసుకొనే వారు తప్పకుండ పైన పేర్కొన్న ధ్రువ పత్రములతో పాటు డ్రైవింగ్ లైనేన్స్, కలిగి ఉండాలి.

5. ఆన్లైన్ ద్వారా దరఖాస్తు పూర్తి చేసి అట్టి దరఖాస్తును జిల్లా షెడ్యూల్డ్ కులముల సేవా సహకార అభివృద్ధి సంఘం లి,, ములుగు కార్యాలయము నందుసమర్పించగలరు. కావున, ఇట్టి అవకాశాన్ని అర్హత గల యస్.సి అభ్యర్ధులు వినియోగించుకోవలసినదిగా .టి.యస్ దివాకార, జిల్లా కలెక్టర్/అధ్యక్షులు, జిల్లా షెడ్యూల్డ్ కులాల సేవా సహకార అభివృద్ధి సంఘం లి.,ములుగు జిల్లా పత్రిక ప్రకటన ద్వారా కోరడంజరిగినది.




## రాయితీ పవర్ స్ప్రేయర్ల పంపిణి చేసిన ఆత్మా కమిటీ చైర్మన్ కర్నాటి రామ కోటేశ్వరరావు

- **పాల్గొన్న ఏడీ, మండల వ్యవసాయధికారులు**

**బోనకల్,మార్చి17,(డీడీ9 వార్త):**

మండల కేంద్రం రైతు వేదిక నందు తెలంగాణ ప్రభుత్వం రైతు సోదరులకు వ్యవసాయ యాంత్రీకరణ పథకంలో భాగంగా సబ్సిడీ కింద యాంత్రికరణ పరికరాలను మధిర నియోజకవర్గం ఆత్మ కమిటీ చైర్మన్ కర్నాటి రామకోటేశ్వరరావు చేతుల మీదుగా స్థానిక రైతులకు అందజేశారు.ఈ సంధర్భంగా ఆత్మ కమిటీ చైర్మన్ కర్నాటి రామకోటేశ్వరావు మాట్లాడుతూ రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం రైతు సోదరులకు అవసరమైన యాంత్రికరణ పరికరాలను రైతు సోదరుల అవసరాల మేరకు అందజేస్తుందని ఈ అవకాశాన్ని రైతు సోదరులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు,ఈ పథకానికి నిధులు కేటాయిస్తున్నటువంటి ఆర్థిక శాఖ మంత్రివర్యులు మధిర శాసనసభ్యులు భట్టి విక్రమార్కకి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బోనకల్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు గాలి దుర్గారావు,బోనకల్ గ్రామ సర్పంచ్ భానోత్ జ్యోతి, ఉప సర్పంచ్ బానోతు కొండ, వ్యవసాయ శాఖ ఏడి విజయ్ చందర్,మండల వ్యవసాయధికారి పి వినయ్ కుమార్,ఏఈవోలు మండల రైతులు పాల్గొన్నారు.




## గాయపడ్డ యువకుడిని పరామర్శించిన భూక్య జంపన్న

**గోవిందరావుపేట, మార్చి 17(డిడి 9వార్త)**



మండలంలోని ముత్తాపూర్ గ్రామానికి చెందిన మందపల్లి శ్రీనివాస్, కుమారుడు అరుణ్ కుమార్ ఇటీవల ప్రమాదవశాత్తు గాయపడి, హైదరాబాద్‌లో శస్త్రచికిత్స చేయించుకుని ప్రస్తుతం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ ములుగు జిల్లా నాయకులు భూక్య జంపన్న ముత్తాపూర్ గ్రామానికి వెళ్లి, బాధితుడు అరుణ్ కుమార్‌ను పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అదేవిధంగా,కుటుంబ సభ్యులకు మనోధైర్యం నింపుతూ, ఎలాంటి అవసరం వచ్చినా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా గ్రామస్థులు జంపన్న సేవాభావాన్నిప్రశంసించారు.

## నూకాంబిక అమ్మవారి ప్రత్యేక పూజలో పాల్గొన్న బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు, కౌశిక్ లత హరి దంపతులు.

**డిడి9వార్త / పెద్దపల్లి మర్చి 18:**

పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం టి టి ఎస్ అంతర్గం గ్రామంలోనుకాంబిక అమ్మవారి పూజా కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, కార్మిక నేత, మాజీ కార్పొరేటర్ కౌశిక్ లత హరి దంపతులు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా వచ్చినటువంటి నాయకులు కౌశికు లత_హరి దంపతులు మాట్లాడుతూ గ్రామంలోని, మండలంలోని ప్రజలు అందరూ కూడా సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండేలా నూకాంబిక అమ్మవారి ఆశీస్సులు కలిగించాలని ప్రత్యేక పూజలు చేయడం జరిగిందని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, కార్మిక నేత, మాజీ కార్పొరేటర్ కౌశిక్ లత_హరి దంపతులు అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, కార్మిక నేత మాజీ కార్పొరేటర్ కౌశిక్ లత_హరి దంపతులు, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కోల సంతోష్ గౌడ్, మాజీ సర్పంచులు బండారి ప్రవీణ్ కుమార్, ధరణి రాజేష్, పెద్దంపేట ఉపసర్పంచ్ కరివేద శ్రీనివాస్ రెడ్డి, మద్దికుంట శంకర్, గాలెంకి ప్రసాద్, బండి మహేష్ గౌడ్, బండి శ్రీనివాస్, జాబు వేణు, నక్క జితేందర్, ధరణి నరేందర్, ప్రశాంత్ గౌడ్, కంపెల్లి సంతోష్, పుట్ట శ్రీను, బత్తిని సతీష్, ఓల్లేపు మల్లేష్, పరశురాం, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# సమస్యలపై డిప్యూటీ తాసిల్దార్ కు వినతిపత్రం

**డీ డీ 9 వార్త, ములుగు :**




భారతీయ జనతా పార్టీ మల్లంపల్లి మండల అధ్యక్షులు బైకాని మహేందర్ యాదవ్ గారి ఆధ్వర్యంలో మల్లంపల్లి మండల నాయబ్ తహసీల్దార్ గారిని కలిసి మండలంలోని వివిధ ప్రజా సమస్యలపై వినతి పత్రం సమర్పించడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారెంటీల అమలులో వైఫల్యం, రైతు భరోసా పెండింగ్, కొత్త పింఛన్ల మంజూరులో జాప్యం, మరియు గ్రామాల్లో నెలకొన్న మౌలిక సదుపాయాల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యల పరిష్కారం అయ్యే వరకు బీజేపీ పోరాటం కొనసాగుతుంది. ఈ కార్యక్రమంలో ఓబీసీ జిల్లా అధ్యక్షులు దండిగా వెంకన్న, బీజేవైఎం జిల్లా జనరల్ సెక్రటరీ కత్తి హరీష్, సీనియర్ నాయకులు బొమ్మరాతి సారన్నా, బండి బాబు, పోతరాజు రమేష్, గొట్టిముక్కుల నరేష్ శర్మ, రాగుల శ్రీకాంత్, గుంటుక సురేష్, మనోహర్ స్వామీ, ఈ కార్యక్రంలో పాల్గొన్నారు.

## వందేమాతరంగీతం ను వ్యక్తిరేకించిన ఎంఐఎం ఎమ్మెల్యే ల సభ్యత్వం రద్దు చెయ్యాలి

- **డా జాడి రామరాజు నేత**

**డీ డీ 9 వార్త, ములుగు :**

మార్చి 17 మంగళవారం రోజున ఏటూరునాగారం మండల కేంద్రం లో బీజేపీ ఎన్నికల కమిటీ కన్వీనర్ గాడిచార్ల రాజశేఖర్ ఆధ్వర్యంలో బీజేపీ మండలముఖ్య నాయకుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశం కు ముఖ్య అతిధిగా కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు డా. జాడి రామరాజు నేత హాజరై మాట్లాడుతు తెలంగాణ రాష్ట్ర ప్రజలు మేధావులు పత్రిక మిత్రులు మేధావులు ఆలోచించండి కాంగ్రెస్ బి ఆర్ ఎస్ ఎం ఐ ఎం సిపిఎం సిపిఐ పార్టీ లు దేశ వ్యతిరేక పార్టీ లు మాత్రమే అన్నారు. అదేవిదంగా అధికార కాంగ్రెస్ పార్టీ కి చిత్తశుద్ధి ఉంటే ఎం ఐ ఎం ఎమ్మెల్యే లు వందేమాతరం గీతాన్ని పాడుతూ ఉండగానే అసెంబ్లీ సమావేశం నుండి వెళ్ళిపోయిన ఎం ఐ ఎం ఎమ్మెల్యే ల సభ్యత్వాలు రద్దు చెయ్యాలని అన్నారు. అదేవిదంగా ఇప్పటికైనా హిందు బంధువులు ఒక్కసారి ఆలోచించండి మన సాంస్కృతిని వ్యతిరేకిస్తున్నా ఎం ఐ ఎం పార్టీ ఎమ్మెల్యేలకు మద్దతుగా ఉంటూన్నా కాంగ్రెస్ బి ఆర్ ఎస్ సిపిఎం సిపిఐ పార్టీ లు మన దేశం లో ఉండడం అవసరమా కదా అనేది ఇతర పార్టీ లలో ఉన్నా హిందుబంధువులు తెలుసుకోవాలని అన్నారు. ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ప్రజలు హిందూ సోదరులు అక్కలు చెల్లెలు అన్నలు తమ్ములు ఆలోచించండి, అర్ధం చేసుకోండి హిందువులను కనుమరుగయ్యే విదంగా చట్టాలు తీస్తూ మత మార్పిడిలను ప్రోత్సహించిన కాంగ్రెస్ పార్టీ బి ఆర్ ఎస్ లు పార్టీ లకు హిందువులు గా అలోచించి కాంగ్రెస్ బి ఆర్ ఎస్ పార్టీ లను భూస్థాపితం చేసి మన సంస్కృతి మనం కాపాడు కోవాలని అన్నారు. అదేవిదంగా గతం లో కూడా కొంత మంది హిందూ వ్యతిరేక శక్తుల వలన దేశం విదేశీ పాలన లోకి వెళ్ళింది. కాబట్టి ఇప్పుడు అటువంటి పరిస్థిలు రాకుండ ఉండాలంటే కాంగ్రెస్ బి ఆర్ఎస్ సిపిఎం సిపిఐ ఎం ఐ ఎం పార్టీ లను భూస్థాపితం చెయ్యాలని అన్నారు. అదేవిదంగా కాంగ్రెస్ పార్టీ కి చిత్త శుద్ధి ఉంటే ఎం ఐ ఎం ఎమ్మెల్యేల సభ్యత్వంలు రద్దు చెయ్యాలని బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు డా జాడి రామరాజు నేత అన్నారు. ఈ సమావేశం లో మాజీ ఎంపీటీసీ యర్రల ఎల్లయ్య బీజేపీ ఉపాధ్యక్షులు దుర్గం దుర్గారావు జనగాం ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదంలో తల్లిదండ్రులను కోల్పోయినబాలుడికి ఆర్థిక సహాయం అందించిన దండే రవి.

**డిడి9వార్త / రామగుండం మర్చి 18:**

పెద్దపల్లి జిల్లా రామగుండం మండలం గోదావరిఖని విద్యానగర్ కు చెందిన మర్రి శ్రావణి_ప్రశాంత్ దంపతులు ఇటీవల హైదరాబాదులో జరిగిన రోడ్డు ప్రమాదంలో దంపతులు ఇద్దరు మరణించడం జరిగింది. ఈ సందర్భంగా దండే రవి బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాట్లాడుతూ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తల్లిదండ్రులను కోల్పోయి ఒంటరి అయినటువంటి అతి చిన్న వయసు గల వారి కుమారుడికి అండగా మేమున్నామంటూ మా వంతుగా(10)పదివేల రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగిందని ఇంకా దాతలు ముందుకు వచ్చి వారి కుమారుడికి సహాయ, సహకారాలు అందించి ఆదుకోవాలని దండే రవి తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దండే రవి, కటం శంకర్ గౌడ్, దాసరి మల్లయ్య, దాసరి మొగిలి, పులి శేఖర్, ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి రేణిగుంట్ల ప్రీతం, దండే యశ్వంత్ గౌడ్, కొప్పుల సుధీర్ కుమార్, ఎలుకల పల్లి సురేష్ తదితరులు పాల్గొన్నారు.





# అగ్ని ప్రమాద బాధిత కుటుంబానికి బీఆర్ఎస్ అండ

- **బాధితురాలికి ఆర్థిక సహాయం**
- **ప్రభుత్వం వెంటనే స్పందించాలని బడే నాగజ్యోతి డిమాండ్**

**వాజేడు, మార్చి 17 (డీడీ9 వార్త):**

ములుగు జిల్లా వాజేడు మండలం మోరుమూరు గ్రామపంచాయతీ పరిధిలోని బొల్లారం గ్రామంలో జరిగిన అగ్ని ప్రమాదంలో నిరుపేద గిరిజన మహిళ బాడిశ రాధకు చెందిన ఇల్లు పూర్తిగా దగ్ధమైంది. ఈ ఘటనపై స్పందించిన ములుగు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జి, మాజీ జెడ్పీ చైర్మన్ శ్రీమతి బడే నాగజ్యోతి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె నిత్యావసర సరుకులతో పాటు 25 కిలోల బియ్యం మరియు రూ.3,000 నగదు సహాయం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రభుత్వం తక్షణమే ఐటిడిఏ ద్వారా టీఆర్ఎఫ్ నిధులను విడుదల చేసి బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు. అదేవిధంగా, ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద వెంటనే ఇల్లు మంజూరు చేసి అవసరమైన సహాయం అందించాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబం ధైర్యంగా ఉండాలని, బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఆమె భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మోరుమూరు గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ పూసం నరేష్ కుమార్, జిల్లా నాయకులు మంచర్ల నాగేశ్వరరావు, బట్ట నాగేంద్ర, మాజీ వార్డు సభ్యులు బోదేబోయిన మోహన్ రావు, కాంతి విజయ్, నాయకులు శ్యామల వీరయ్య, చందా లక్ష్మయ్య, యువకులు బట్టి విజయ్ తదితరులు పాల్గొన్నారు.



# గ్రామపంచాయతీ సిబ్బంది సమస్యలపై చలో హైదరాబాద్ సందర్భంగా ముందస్తు అక్రమ అరెస్టులు.....

**అశ్వరావుపేట:మార్చి17 (డిడి 9 వార్త)**

అశ్వరావుపేట నియోజకవర్గం పరిధిలో అన్ని మండలాలలో పంచాయతీ కార్మికుల నేతలను ముందస్తుగా అక్రమ అరెస్ట్ లు చేస్తున్నారని సోమవారం అర్ధరాత్రి సిఐటియు జిల్లా నాయకులు యాదగిరి వెంకటప్పయ్య ఖండించారు. అన్ని మండలాల కార్మిక నాయకులను రాష్ట్ర నాయకులను జిల్లా నాయకులను కాంగ్రెస్ సర్కారు కు అరెస్టుల పైన ఉన్న దృష్టి కార్మికుల సమస్యలపై ఎందుకు లేదు? అని ఆయన ప్రశ్నించారు. నారాయణపురం ఆయన స్వగృహంలో ముందస్తు గృహ నిర్బంధం స్థానిక పోలీసులు చేసినారు. పంచాయతీ కార్మికుల న్యాయమైన కోరికలు తీర్చాలని ప్రభుత్వానికి ఆయన విన్నవించారు ఈ అక్రమ అరెస్టులు తో కార్మికుల ఇబ్బంది పడటం సమంజసం కాదని ఆయన పత్రిక ముఖంగా తెలియజేసినారు . ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ కార్మికుల సిబ్బంది పాల్గొన్నారు.




# కార్మికుల సమస్యలను పరిష్కరించకుంటే సమ్మె కు పిలుపు నిస్తాం.

- **గనులు డిపార్ట్మెంట్ ల పై ధర్నా నిర్వహించి అధికారుల కు వినతి పత్రాలు.**
- **సింగరేణి కి 50 వేల కోట్ల బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్.**
- **కొత్త గనులు సత్వరమే కేటాయించాలి.**

**డిడి9వార్త / రామగుండం మార్చి 18:**

సింగరేణి లో కార్మికుల పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని లేకుంటే సమ్మె కు పిలుపు నిస్తామని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి, బ్రాంచి సహాయ కార్యదర్శి రంగు శ్రీను లు పేర్కొన్నారు. మంగళవారం సింగరేణి ఆర్జీ వన్ ఏరియా లోని గనులు, డిపార్ట్మెంట్ లు, ఓసిపి 5 లలో ధర్నాలు నిర్వహించి డిమాండ్ లతో కూడిన వినతి పత్రాలు అధికారులకు ఇచ్చిన అనంతరం వారు మాట్లాడుతూ సింగరేణి కి రాష్ట్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన 51 వేల కోట్ల బకాయిలను వెంటనే చెల్లించాలని, కొత్త గనులు కేటాయించాలని, ఏసిబి విచారణ పేరుతో నిలిపి వేసిన మెడికల్ బోర్డు ను వెంటనే నిర్వహించాలని వారు డిమాండ్ చేశారు. అదే విధంగా సొంత ఇంటి పథకం, పెర్క్స్ పై ఇన్ కం టాక్స్ యాజమాన్యం చెల్లించాలని, మారుపేర్లు, విజిలెన్స్ కేసుల కార్మికుల డిపెండెంటు లకు ఉద్యోగాలు ఇవ్వాలని, డిస్మిస్ కార్మికులకు ఒక సారి అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు, సింగరేణి లో మితిమీరిన రాజకీయ జోక్యాన్ని అరికట్టాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా సింగరేణి లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, యాజమాన్యం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాల పై ఈ నెల 18 నుంచి 30 వరకు సేవ్ సింగరేణి పేరుతో గోలేటి నుండి కొత్తగూడెం వరకు పోరు జాత నిర్వహించి హెడ్ ఆఫీస్ ను ముట్టడిస్తామని, ఇందులో భాగంగా ఈ నెల 22 న గోదావరిఖని కి పోరు జాత వస్తుందని, ఇట్టి జాతా గోదావరి బ్రిడ్జి నుంచి చౌరస్తా వరకు మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించి కార్నర్ మీటింగ్ జరుగుతుందని, ఇట్టి కార్యక్రమాలను విజయవంతం చేయాలని వారు కార్మిక వర్గాన్ని కోరారు. కార్మికుల సమస్యల ను పరిష్కారం చేయకుంటే ఎప్రిల్ లో సమ్మె కు పిలుపు నివ్వడం జరుగుతుందని వారు హెచ్చరించారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి ఆఫీస్ బేరర్స్ తో పాటు ఫిట్ కార్యదర్శులు సంకె అశోక్, మాదన మహేష్, సిద్దమల్ల రాజు, సిర్ర మల్లికార్జున్, ఎస్ వెంకట్ రెడ్డి, గండి ప్రసాద్, చెప్యాల భాస్కర్, దాసరి అనిల్, కే.విజయలక్ష్మి, దొంత సాయన్న, ఎం. చక్రపాణి, ఎం.ఎ. గౌస్, కలవేణి రాజేష్, పొన్నాల వెంకటయ్య, కారంపూరి వెంకన్న, గుర్రం ప్రభుదాస్, నాయిని శంకర్, గొడిశల నరేశ్, పొన్నం రంజిత్, అజీం, బలుసు రవి, బండి మల్లేష్, దాసరి శ్రీనివాస్, రెడ్డి వెంకట స్వామి, వేముల అశోక్, ఇజ్జగిరి రాజు, ఎం.సత్యనారాయణ, చంద తిరుపతి, బిట్టి వెంకటేశ్వర్లు, అటికేటి రాజు, బొల్లి శ్రీనివాస్, ఏ.వి.ఎస్ ప్రకాశ్, దోరగండ్ల మల్లయ్య,బి.సమ్మయ్య, ఆఫీస్ కార్యదర్శి తొడుపునూరి రమేశ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.




# కాసిందేవిపేట లో ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు

- **పారిశుద్ధ్య పనుల్లో సర్పంచ్ వాంకుడోత్ నిరోషా అమర్ సింగ్**
- **గ్రామపంచాయతీ సిబ్బంది పనితీరు భేష్**
- **ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**

**డీ డీ 9 వార్త, ములుగు :**

కాశిందేవిపేట గ్రామపంచాయతీ పారిశుద్ధ్య పనుల పరిశీలనలో భాగంగా కాసిం దేవి పేట గ్రామాన్ని ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్పంచ్ వాంకుడోత్ నిరోషా అమర్ సింగ్ ఆధ్వర్యంలో చేపడుతున్న పారిశుద్ధ్య పనులు పర్ఫెక్ట్ గా ఉన్నాయని ప్రజలకు పరిసరాలను శుభ్రంగా ఉంచడంలో సర్పంచ్ పాత్ర ఈ కీలకమని గ్రామపంచాయతీ సిబ్బంది పనితీరు భేష్ గా ఉందని వారి తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి సంతోష్, ఏ ఈ ఓ , గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# నరసాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో కిడ్నీ వ్యాధిగ్రస్తులకు హెల్త్ క్యాంప్ నిర్వహించిన పీహెచ్సీ వైద్యులు డాక్టర్ సుభాష్

- **వ్యాధిగ్రస్తులకు తగు సూచనలు సలహాలు చేసిన వైద్య సిబ్బంది**

**మార్చ్ 17 డిడి 9 వార్త దుమ్ముగూడెం**

దుమ్ముగూడెం మండలం నరసాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో కే దుమ్ముగూడెం గ్రామంలో కిడ్నీ వ్యాధిగ్రస్తుల దృష్ట్యా హెల్త్ క్యాంపు నిర్వహించడం జరిగింది . ఈ హెల్త్ క్యాంపులో నరసాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ సుభాష్ పాల్గొని వారి ఆరోగ్య పరిస్థితి దృష్ట్యా తగు జాగ్రత్తలు సలహాలు తో పాటు మందులను ఇవ్వడం జరిగింది. ముఖ్యంగా నొప్పులు మాత్రలు గ్యాస్ కు సంబంధించిన దీర్ఘకాలికంగా వాడుతున్నటువంటి మందులను ఆపాలని సూచించారు. మద్యపానం ధూమపానం వంటి అలవాట్లకు దూరంగా ఉండాలని వ్యాధిగ్రస్తులకు సలహాలు ఇవ్వడంతో పాటు బీపీ షుగర్ వంటి దీర్ఘకారక వ్యాధుల కు సంబంధించిన చికిత్స క్రమంగా తీసుకోవాలని నిర్లక్ష్యం చేయవద్దని అలాగే మంచినీరు ఎక్కువగా తీసుకోవాలని సరైన సమయంలో నిద్ర కూడా కిడ్నీ ఆరోగ్యానికి అవసరమని డాక్టర్ సుభాష్ తెలిపారు. ఈ హెల్త్ క్యాంపులో సుమారుగా 30 మంది కిడ్నీ వ్యాధిగ్రస్తులు హాజరైనారు. వీరిలో సుమారుగా 17 మందికి రక్త పరీక్షలు బీపీ షుగర్ వంటి సాధారణ పరీక్షలు చేసినట్టు డాక్టర్ సుభాష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నరసాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ సుభాష్ తో పాటు సూపర్వైజర్స్ హెల్త్ అసిస్టెంట్ ఆశ వర్కర్లు మరియు పంచాయతీ సర్పంచ్ పంచాయతీ సెక్రటరీ పాల్గొన్నారు




# మంత్రి సీతక్క సహకారంతోనే గ్రామాభివృద్ధి

- **ఇంచన్ చెరువుపల్లి గ్రామ సర్పంచ్ సపావట్ ఇశ్రా**

**డీ డీ 9 వార్త, ములుగు :**

పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క సహకారంతోనే గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని ఇంచన్ చెరువుపల్లి గ్రామ సర్పంచ్ సపావట్ ఇశ్రా డిడి 9 వార్తకు తెలిపారు. తాను సర్పంచిగా గెలుపొంది బాధ్యతలు స్వీకరించినప్పటి నుండి ఏ సమస్య ఉన్న మంత్రి పరిష్కరిస్తున్నారని పేర్కొన్నారు. గత కొన్నేళ్లు గా పెండింగ్లో ఉన్న గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులు ప్రారంభించామని తెలిపారు. అలాగే గ్రామానికి వచ్చే రోడ్డు బీటీ పనులు అసంపూర్తిగా ఉన్నాయని మంత్రి సీతక్క దృష్టికి తీసుకెళ్లిన వెంటనే పనులు ప్రారంభించే విధంగా ఆదేశాలు జారీ చేశారని ఆయన తెలిపారు.



గ్రామ అభివృద్ధికి సహకారం అందిస్తున్న మంత్రి సీతక్కకు గ్రామ సర్పంచ్ ఇశ్రా, వార్డు సభ్యులు, హెల్పింగ్ హ్యాండ్ సామాజిక కార్యకర్త అశోకులు, గ్రామస్తులు మంత్రి సీతక్కకు కృతజ్ఞతలు తెలిపారు.

# గోదావరి ఒడ్డునే పూసూరు... అయినా పుష్కర్ ఘాట్ లేదు

- **2–3 కిలోమీటర్లు నడిచి స్నానం చేస్తున్న భక్తులు**
- **పూసూరు పంచాయతీపై అధికారుల నిర్లక్ష్యం**

**వాజేడు, మార్చి 17 (డీడీ9):**



ములుగు జిల్లా వాజేడు మండలం పూసూరు గ్రామ పంచాయతీకి సంబంధించిన పుష్కర్ ఘాట్ సమస్య ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. గోదావరి నది ఒడ్డునే ఉన్నప్పటికీ, పూసూరు గ్రామానికి ఇప్పటివరకు పుష్కర్ ఘాట్ ఏర్పాటు చేయకపోవడంపై స్థానికులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. పుష్కరాల సమయంలో కోట్లాది మంది భక్తులు గోదావరిలో పవిత్ర స్నానం చేస్తారు. అయితే గోదావరి తీరాన ఉన్న పూసూరు గ్రామానికి కనీస సదుపాయమైన పుష్కర్ ఘాట్ కూడా లేకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ విషయంపై సమాచార హక్కు వికాస సమితి మండల సెక్రటరీ జనగాం ప్రసాద్ రావు స్పందిస్తూ, గోదావరి పక్కనే ఉన్న గ్రామాన్ని అధికారులు పట్టించుకోకపోవడం బాధాకరమని అన్నారు. "మరుమూల ప్రాంతాల్లో ఘాట్‌లు ఏర్పాటు చేస్తే, పూసూరు ఎందుకు పక్కన పడుతోంది?" అని ప్రశ్నించారు. ప్రస్తుతం వాజేడు మండలంలో ఉన్న పుష్కర్ ఘాట్‌లకు చేరుకోవడానికి పూసూరు పరిసర గ్రామాల ప్రజలు 2 నుంచి 3 కిలోమీటర్లు నడవాల్సిన పరిస్థితి ఉంది. వృద్ధులు, మహిళలు, చిన్నపిల్లలు ఈ దూరం నడవడం కష్టసాధ్యమని గ్రామస్తులు చెబుతున్నారు. పుష్కరాల సమయంలో లక్షలాది మంది భక్తులు వచ్చే అవకాశముండటంతో, పూసూరు గ్రామంలో ఒక ఘాట్ ఏర్పాటు చేస్తే భక్తులకు ఎంతో సౌకర్యంగా ఉంటుందని ప్రజలు భావిస్తున్నారు. అదేవిధంగా రద్దీ తగ్గించడంలో కూడా ఇది సహాయపడుతుంది. అయితే స్పష్టమైన అవసరం ఉన్నప్పటికీ అధికారులు స్పందించకపోవడం ఆశ్చర్యకరమని జనగాం ప్రసాద్ రావు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల అవసరాలను పట్టించుకోకపోవడం ప్రభుత్వ వ్యవస్థలోని నిర్లక్ష్యాన్ని సూచిస్తుందని అన్నారు. రాబోయే పుష్కరాలను దృష్టిలో పెట్టుకుని పూసూరు గ్రామంలో వెంటనే పుష్కర్ ఘాట్ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భక్తుల సౌకర్యంతో పాటు గ్రామ అభివృద్ధికి కూడా ఇది దోహదం చేస్తుందని పేర్కొన్నారు. లేకపోతే ఇది అధికారుల నిర్లక్ష్యానికి మరో ఉదాహరణగా మిగిలిపోతుందని హెచ్చరించారు. పూసూరు గ్రామ ప్రజల హక్కుల కోసం పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ లో ఒక వ్యక్తికి 03 రోజుల జైలు శిక్ష.

**డిడి9వార్త / రామగుండం మర్చి 18:**

రామగుండం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ బి.రాజేశ్వరరావు ఆధ్వర్యంలో డ్రంక్&డ్రైవ్ లో దొరికిన 4 మందిని, సెకండ్ అడిషనల్ మేజిస్ట్రేట్ గోదావరిఖని, వెంకటేష్ దుర్వ ముందు హాజరుపరుచగా 3 గురికి 6000/ రూపాయల జరిమానా విధించారు. ఒక వ్యక్తి కి రెండవసారి పట్టుబడగా "03 రోజుల జైలు శిక్ష "విధించారు. వీరిని కరీంనగర్ జిల్లా జైలుకు తరలించడం జరిగింది. సీఐ మాట్లాడుతూ వాహనం మద్యం తాగి వాహనం నడప రాదని నడిపినచో వారిపై చట్టరీత్యా చర్య తీసుకోవడం జరుగుతుంది మరియు వాహానానికి సంబంధించిన పత్రములు మరియు టూ వీలర్ వెహికల్స్ నడిపేవారు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని సిఐ తెలియజేయడం జరిగింది.



# గంజాయి పట్టివేత

- **సి సి ఎస్, సివిల్ పోలీసుల జాయింట్ ఆపరేషన్**
- **ముగ్గురి అరెస్ట్**

**భూపాలపల్లి మార్చి 17 ( డిడి 9 వార్త )**



సీసీఎస్ టీం, భూపాలపల్లి పోలీసులు సంయుక్తంగా నిర్వహించిన ఆపరేషన్‌లో ముగ్గురు వ్యక్తులను అరెస్ట్ చేసి గంజాయి స్వాధీనం చేసుకున్నారు. జిల్లా బస్టాండ్ వద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్న ముగ్గురిని మంగళవారం మధ్యాహ్నం అదుపులోకి తీసుకుని తనిఖీ చేయగా, వారి వద్ద నుంచి కిలో అయిదు వందల గ్రాముల నిషేధిత గంజాయి స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న గంజాయి విలువ సుమారు 75,000 వేల రూపాయలు గా అంచనా. అదేవిధంగా మూడు మొబైల్ ఫోన్లను కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనలో మహమ్మద్ పర్వేజ్ , ఎండి క్వార్టర్స్, భూపాలపల్లి,దిండి సాయి తిరుమల్ సీఆర్ నగర్, గాంధీనగర్,కుర్రి చరణ్ , రాంనగర్ లపై ఎన్‌డీపీఎస్ చట్టం ప్రకారం కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరచి రిమాండ్‌కు తరలించారు. మైనర్ అయిన కుర్రి చరణ్‌ను జువెనైల్ కోర్టు ముందు హాజరుపరిచారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మాదకద్రవ్యాల అక్రమ రవాణాను పూర్తిగా నిర్మూలించేందుకు భూపాలపల్లి జిల్లా పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నారని తెలిపారు. నిషేధిత మాదకద్రవ్యాల విక్రయం లేదా రవాణా గురించి ఎవరైనా సమాచారం ఉంటే టోల్ ఫ్రీ నంబర్ 8712658111 కు తెలియజేయాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని పేర్కొన్నారు. భూపాలపల్లి సీఐ నరేష్ కుమార్ మాట్లాడుతూ మాదకద్రవ్యాలకు సంబంధించిన నేరాలపై ప్రత్యేక నిఘా కొనసాగుతోందని, యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని సూచించారు. ప్రజలు ఈ తరహా అక్రమ కార్యకలాపాలపై నిర్భయంగా సమాచారం అందించాలని కోరారు. అదేవిధంగా భూపాలపల్లి ఎస్ఐ సాంబమూర్తి మాట్లాడుతూ మాదకద్రవ్యాల అక్రమ రవాణాపై కఠిన చర్యలు కొనసాగుతాయని తెలిపారు. గంజాయి లేదా ఇతర మాదకద్రవ్యాలకు సంబంధించిన సమాచారం ఉంటే వెంటనే డయల్ 100 కు సమాచారమివ్వాలని కోరారు.

# ఎల్పీజీ వినియోగం పై నజర్

**భూపాలపల్లి మార్చి 17 ( డిడి 9 వార్త )**

జిల్లా లో ఎల్పీజీ గ్యాస్ వినియోగం పై సివిల్ సప్లయ్ అధికారులు ఒక నజర్ వేశారు. కొద్ది రోజుల క్రితం గ్యాస్ రీ ఫిల్లింగ్ చేస్తున్న వారిని గుర్తించి కేసులు నమోదు చేయగా, తాజాగా మంగళవారం నాడు జిల్లాలోని వివిధ బేకరీలు, చికెన్ సెంటర్లలో సివిల్ సప్లై ఇన్స్పెక్టర్లు ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల సందర్భంగా గృహ అవసరాలకు మాత్రమే వినియోగించాల్సిన ఎల్పీజీ సిలిండర్లను వాణిజ్య అవసరాల కోసం ఉపయోగిస్తున్నట్లు గుర్తించారు. మొత్తం ఆరు గృహ వినియోగ సిలిండర్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎవరూ అక్రమ నిల్వలు, అక్రమ అమ్మకాలు చేయరాదని హెచ్చరించారు. ఈ సందర్భంగా సివిల్ సప్లై ఇన్స్పెక్టర్ సురేందర్ రెడ్డి మాట్లాడుతూ, గృహ వినియోగానికి కేటాయించిన సిలిండర్లను వాణిజ్య వంటలకు ఉపయోగించడం చట్ట విరుద్ధమని స్పష్టం చేశారు. ఇటువంటి అక్రమ వినియోగం వల్ల ప్రభుత్వానికి నష్టం కలగడమే కాకుండా, అర్హులైన గృహ వినియోగదారులకు ఇబ్బందులు కలుగుతాయని తెలిపారు. అందువల్ల, ఎవరూ గృహ వినియోగ సిలిండర్లను వాణిజ్య అవసరాలకు ఉపయోగించరాదని ఆయన హెచ్చరించారు. భవిష్యత్తులో ఇటువంటి అక్రమ వినియోగం ఎవరైనా చేస్తూ పట్టుబడితే, సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుని నిత్యావసరాల చట్టం ప్రకారం కేసులు నమోదు చేస్తామని తెలిపారు. అదేవిధంగా, అన్ని వ్యాపార సంస్థలు ప్రభుత్వ నిబంధనలు మరియు మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటించాలని ఆయన సూచించారు.



# ఇంచెన్ చెరువు పల్లిలో బీటీ రోడ్డు పనులు ప్రారంభం



- **మంత్రి సీతక్కకు కృతజ్ఞతలు తెలిపిన గ్రామస్తులు**

**డీ డీ 9 వార్త, ములుగు :**

ములుగు జిల్లా, వెంకటాపూర్ మండలం, ఇంచెంచెర్వుపల్లి గ్రామంలో ఈరోజు బీటీ రోడ్డు నిర్మాణ పనులను ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత రోడ్డు కాంట్రాక్టర్, గ్రామ సర్పంచ్ ఇశ్రా,ఉపసర్పంచ్ సపవట్ సరిత, బిద్దు రాజ్, ఆగే రాజు, ఎడ్ల మురళి, విలేజ్ హెల్పింగ్ అండ్ ఫౌండర్ కామ అశోక్ , గ్రామ పెద్దలు, యువత మరియు గ్రామస్తులు పాల్గొన్నారు. సంప్రదాయ ప్రకారం కొబ్బరికాయలు కొట్టి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా విలేజ్ హెల్పింగ్ అండ్ ఫౌండర్ కామ అశోక్ గారు మాట్లాడుతూ, రోడ్డు పనులు ఇప్పటికే చాలా కాలంగా ఆలస్యమవడంతో అనేక ప్రమాదాలు చోటుచేసుకున్నాయని తెలిపారు. ఇకపై నిర్మించబడుతున్న బీటీ రోడ్డు పూర్తిస్థాయిలో నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా, పటిష్టంగా, దీర్ఘకాలం నిలిచే విధంగా నిర్మించాల్సిందిగా సంబంధిత కాంట్రాక్టర్‌ను కోరారు. గ్రామస్తులంతా ఒకే స్వరంతో, రోడ్డు నిర్మాణంలో తక్కువ నాణ్యత గల పదార్థాలు ఉపయోగించకుండా, సరైన మందం (థిక్నెస్), బలమైన బేస్, ప్రభుత్వం నిర్దేశించిన ప్రమాణాల ప్రకారం పనులు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ రోడ్డు గ్రామ ప్రజల రాకపోకలకు ప్రధాన మార్గం కావడంతో, భవిష్యత్తులో ప్రమాదాలు జరగకుండా సురక్షితమైన మరియు బలమైన రోడ్డు నిర్మించాలని కోరారు. ముఖ్యంగా రోడ్డు పనులు పూర్తి కావడంలో సహకరించిన పంచాయతీరాజ్ శాఖ మరియు శ్రీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు సీతక్కకి మరియు జిల్లా కలెక్టర్ టిఎస్ దివాకర్ గారికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.



## కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

- **తహసిల్దార్‌కు బీజేపీ నాయకుల వినతిపత్రం**

**పాలకుర్తి మార్చి 17(డిడి 9 వార్త)**

పాలకుర్తి మండల తహసిల్దార్ గారి కార్యాలయంలో మండల అధ్యక్షుడు మారం రవి కుమార్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కాంగ్రెస్ గవర్నమెంట్ అధికారంలోకి వచ్చిన వెంటనే 100 రోజులలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తామని ముఖ్యంగా ప్రజలకు హామీ ఇచ్చినటువంటి పెన్షన్ల పెంపు, రైతు భరోసా కింద కౌలు రైతులకు 15000 వ్యవసాయ కూలీలకు 12000 వరి పంటకు 500 బోనస్ ఇస్తామని, యువ వికాసం కింద యువకులకు 5లక్షల వరకు విద్య భరోసా కార్డు ప్రతి మండలంలో తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్స్ అలాగే నిరుద్యోగులకు ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదల చేయడంలో విఫలమైందని, ముఖ్యంగా మహిళలకు ప్రతినెల 2500 రూపాయలు, అలాగే 500 కే గ్యాస్ సిలిండర్, చేయూత కింద 4000 నెలవారి ఫించను, 10లక్షలు వరకు రాజీవ్ ఆరోగ్యశ్రీ బీమా లాంటి హామీలు ఇచ్చి తెలంగాణ ప్రజలను మోసం చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోతే రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా భారీ ఎత్తుగా కాంగ్రెస్ ప్రభుత్వం పై ధర్నాలు రాస్తారోకోలు ఉంటాయని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి దుంపల సంపత్, జిల్లా నాయకులు కమ్మగాని శ్రీకాంత్, జిల్లా కౌన్సిల్ సభ్యుడు మంచినీళ్ల ఉపేందర్ రెడ్డి ఇతర నాయకులు పాల్గొన్నారు



# వికసిత్ భారత్ జి రామ్ జి చట్టంవద్దు ఉపాధి హామీ చట్టమే ముద్దు

- **వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి మర్మం చంద్రయ్య డిమాండ్**

**మార్చ్ 17 డిడి 9 వార్త దుమ్ముగూడెం**

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి గ్యారెంటీ చట్టం 2005లో రూపొందింది.ఈ చట్టాన్ని తీసుకురావడానికి వామపక్ష పార్టీలు ప్రజా సంఘాలు అనేక పోరాటాలు చేసిన ఫలితంగా వచ్చిన ఈ చట్టాన్ని కేంద్ర బిజెపి ప్రభుత్వం ఈ చట్టాన్ని సవరించి కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేసే విధంగా జి రామ్ జి చట్టాన్ని ముందుకు తీసుకు వచ్చిందని వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి మర్మం చంద్రయ్య అన్నారు.ప్రస్తుతానికి ప్రతి రోజు పని కల్పించాలి అని ఆయన కోరారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి గ్యారెంటీ చట్టం 2005 రాకముందు వ్యవసాయ కార్మికులందరూ వలస కూలీ పనులకు వెళ్లడం జరిగింది అని చట్టం వచ్చిన తర్వాత మా ఊరిలో మా గ్రామంలో పని దొరుకుతుందని ఆనందంతో వ్యవసాయ కార్మికులు వంద రోజులు పని చేసేవారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. అలాంటి ఈ చట్టాన్ని జి రాం జీ పేరుతో కేంద్ర బిజెపి ప్రభుత్వం తీసుకు వచ్చిన ఇ చట్టాన్ని రద్దు చేసి వెంటనే పాత చట్టాన్ని అమలు చేయాలని అన్నారు, ఈరోజు దుమ్ముగూడెం మండలం బట్టి గూడెం గ్రామంలో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఉపాధి కూలీల సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగిందని ప్రతిరోజు ఇక్కడ పనిచేస్తున్న వారికి 150 రూపాయల కంటే ఎక్కువ రావట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా గత మూడు నెలల నుండి పెండింగ్ లో ఉన్న వేతనాలు కూడా ఇప్పించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు మడకం మహేంద్ర నాథ్, కొరస లక్ష్మయ్య, జలకం కృష్ణ, రాజబాబు ,సీతమ్మ, ముత్యాలక్క,నరసమ్మ , శాంతమ్మ శ్రీను , తదితరులు పాల్గొన్నారు



# శ్రీ రేణుక ఎల్లమ్మ ఉత్సవాల్లో గుడి నిర్మాణానికి భూమి పూజ చేసిన మేయర్.

**డిడి9వార్త / రామగుండం మర్చి 18:**



రా మ గుం డం కార్పొరేషన్ పరిధిలోని ఒకటవ డివిజన్ మేడిపల్లి గ్రామంలో మంగళవారం రోజున మేడిపల్లి గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ రేణుక ఎల్లమ్మ ఉత్సవానికి ముఖ్యఅతిథిగా రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి మరియు డిప్యూటీ మేయర్ పాతపెల్లి ఎల్లయ్య గార్లు పాల్గొని శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఉత్సవాలు ప్రారంభోత్సవం చేశారు అనంతరం రేణుక ఎల్లమ్మ గుడి నిర్మాణం కు భూమి పూజలు నిర్వహించిన గౌడ కుటుంబాలు,మేయర్ మహంకాళి స్వామి డిప్యూటీ మేయర్ పాతపెల్లి ఎల్లయ్య గార్ల చేతుల మీదుగా కొబ్బరికాయ కొట్టి శ్రీ రేణుక ఎల్లమ్మ ఉత్సవాలు ప్రారంభోత్సవం చేశారు,మేడిపల్లి గౌడ కుటుంబాలు అందరు కలిసి మేకతో రేణుక ఎల్లమ్మ తల్లికి మొక్కలు చెల్లించుకున్నారు అనంతరం మేయర్ మహంకాళి స్వామి ని డిప్యూటీ మేయర్ పాతపెల్లి ఎల్లయ్య ను ఘనంగా సన్మానించారు రేణుక ఎల్లమ్మ తల్లి కార్యక్రమాన్ని నిర్వహించిన గౌడ సంఘాన్ని మేయర్ మహంకాళి స్వామి అభినందించారు అనంతరం రామగుండం మేయర్ మహంకాళి స్వామి మాట్లాడుతూ గౌడ కుటుంబాలకు శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆరాధ్య దైవమని ఎల్లమ్మ తల్లి యొక్క గుడి నిర్మాణం చేయడం అభినందనీయమని రేణుక ఎల్లమ్మ తల్లి ఆశీస్సులు రామగుండం ప్రజల మీద ఉండాలని గుడి నిర్మాణం కు మా వంతు సహకారం ఉంటుందని గౌడ కుటుంబ సభ్యులందరూ కూడా ఐకమత్యంగా ఉండాలని రామగుండం మేయర్ మహంకాళి స్వామి సూచించారు ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మడిపెల్లి విజయ మల్లేష్,తో పాటు వివిధ డివిజన్ల కార్పొరేటర్లు గడ్డం శ్రీనివాస్,ముస్తఫా, బొడిగ ప్రియా భరత్ గౌడ్,మేరుగు భూలక్ష్మి లింగమూర్తి,దూళికట్ట సతీష్ ఒకటో డివిజన్ సోషల్ మీడియా ఇన్చార్జ్ గుర్రాల మల్లేష్ యాదవ్, మేరుగు అభిషేక్ తోపాటు మేడిపల్లి గౌడ సంఘం మరియు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మణుగూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో "వికసిత్ భారత్" కార్యక్రమం..

- **వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్ - 2026 కార్యక్రమంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు..**

**మణుగూరు. మార్చి 17(డి డి 9వార్త)**




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం నాడు యూత్ అఫైర్స్ అండ్ స్పోర్ట్స్ శాఖ ఆధ్వర్యంలో వికసిత్ భారత్ యువ పార్లమెంట్ 2026 ను నిర్వహించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా విద్యార్థినీ, విద్యార్థులకు నిర్వహించిన ఈ కాంపిటీషన్ కార్యక్రమంలో సమితిసింగారం గ్రామపంచాయతీ కి చెందిన ప్రజా ప్రతినిధులు పాల్గొని యువతను ఉద్దేశించి తమ సందేశాన్ని వినిపించారు.అనంతరం జరిగిన కార్యక్రమంలో మిట్టగూడెం తెలంగాణ గురుకుల డిగ్రీ కళాశాల విద్యార్థి పి. గణేష్ "ప్రశ్నించడం"విభాగంలో మొదటి బహుమతి గెలిచాడు.NSS జిల్లా కో ఆర్డినేటర్ కామేశ్వరరావు బహుమతిని అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ భద్రయ్య, విద్యార్థులు అధ్యాపకులు మరియు సమితిసింగారం గ్రామపంచాయతీ సర్పంచ్ కలబోయిన మాధవరావు, ఉప సర్పంచ్ గాండ్ల సురేష్, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సహజ వ్యవసాయం వైపు రైతులు ముందుకు రావాలి..

- **జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు**

**మార్చ్ 17 డిడి 9 వార్త దుమ్ముగూడెం**

దుమ్ముగూడెం మండలం పెద్ద నల్ల బల్లి రైతు వేదికలో మంగళవారం సహజ వ్యవసాయం పై ఒకరోజు ఓరియంటేషన్ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులకు సహజ వ్యవసాయం పద్ధతులు, ప్రయోజనాలు, ఖర్చు తగ్గింపు, నేల ఆరోగ్యం పరిరక్షణ వంటి అంశాలపై వివరంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా శిక్షణలో పాల్గొన్న రైతులకు అవసరమైన కిట్లను పంపిణీ చేశారు. రైతులు సహజ వ్యవసాయాన్ని స్వీకరించి స్థిరమైన వ్యవసాయం వైపు అడుగులు వేయాలని ఆయన సూచించారు..



# భద్రాచలం ఐటీడీఏ కాలనీల్లో తీరనున్న విద్యుత్ కష్టాలు

- **రూ. 3 కోట్లతో 33/11 కేవీ సబ్-స్టేషన్ నిర్మాణానికి భూమిపూజ**
- **ఐదు నెలల్లో అందుబాటులోకి.. 5 వేల కుటుంబాలకు లబ్ధి: పీఓ బి. రాహుల్**

**భద్రాచలం మార్చి 17 డిడి9 వార్త**

భద్రాచలం ఐటిడిఏ పరిసరాల్లో నివసిస్తున్న కాలనీలోని కుటుంబాలకు సౌకర్యవంతంగా మరియు విద్యుత్ కొరత, సమస్యలు తలెత్తకుండా 33/11kv సబ్స్టేషన్ నిర్మాణం చేపడుతున్నట్లు ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి బి. రాహుల్ అన్నారు. మంగళవారం నాడు ఐటీడీఏ ప్రాంగణంలోని గిరిజన మ్యూజియం వెనుక ఉన్న 30 కుంటల ఖాళీ స్థలంలో 33/11 కె.వి సబ్స్టేషన్ నిర్మాణం కొరకు భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐటీడీఏ పరిధిలోని శివారు కాలనీలలో లోవోల్టేజి మరియు విద్యుత్ సమస్య వలన పరికరాలు ఎలక్ట్రానిక్ వస్తువులు పాడైపోతున్నట్లు ప్రజల విజ్ఞప్తుల మేరకు విద్యుత్ శాఖ ద్వారా మూడు కోట్ల రూపాయల వ్యయంతో సబ్ స్టేషన్ నిర్మాణం పనులకు ప్రారంభించడం జరిగిందని, ఈ సబ్ స్టేషన్ నిర్మాణం ఐదు నెలల్లో పూర్తవుతుందని, ఈ సబ్స్టేషన్ నిర్మాణం వలన పట్టణం మరియు శివారు కాలనీలలో రాబోయే రోజులలో విద్యుత్ సమస్య అనేది ఉండదని, దాదాపు 5 వేల కుటుంబాలకు నిరంతరంగా విద్యుత్ సరఫరా అవుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ సూపరిం డెంట్ ఇంజనీర్ ఈ మహేందర్, భద్రాచలం డివిజనల్ ఇంజనీర్ కే జీవన్ కుమార్, భద్రాచలం కన్స్ట్రక్షన్ డిఇ వెంకటేశ్వర్లు, ఇతర భద్రాచలం డివిజన్ మరియు జిల్లా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



# ఏజెన్సీ ప్రాంతంలో ఇసుక డీ సెల్టింగ్ వ్యవస్థ రద్దు చేయాలి..

- **జిఎస్పి జిల్లా అధ్యక్షుడు పూనెం ప్రతాప్**
- **ఉపాధి కోల్పోతున్న ఆదివాసులు ప్రజలు...**
- **కొమరం భీం ఆదర్శంగా మరో ఉద్యమానికి శ్రీకారం చుడతాం...**

**మార్చ్ 17 డిడి9 వార్త వెంకటాపురం.**

ఏజెన్సీ ప్రాంతాల్లో ఇసుక డీ సెల్టింగ్ వ్యవస్థ రద్దు చేయాలనీ గొండ్వానా సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షుడు పూనెం ప్రతాప్ డిమాండ్ చేశారు.మంగళవారం ఎదురు గుట్టల సమీపంలో గొండ్వానా సంక్షేమ పరిషత్ ముఖ్య నాయకుల సమావేశంలో చర్ల మండల వర్కింగ్ వరప్రసాద్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ములుగు జిల్లా అధ్యక్షుడు పూనెం ప్రతాప్ పాల్గొని మాట్లాడుతూ.ఏజెన్సీ ప్రాంతాలైన చర్ల,వెంకటాపురం మండలాల పరిధిలోని ఏజెన్సీ గ్రామాలైన సుబ్బంపేట,యకన్నగూడెం,ఎదిర,సూరవీడు,కొండాపురం, ఆలుబాక,రామచంద్రపురం తదితర ఆదివాసీ గ్రామాలకు,డీ సెల్టింగ్ విధానాన్ని తీసుకు రావడం వల్ల ఆదివాసీ ప్రజలకు తీరని అన్యాయం చెయ్యడమే అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇసుక డీ సెల్టింగ్ విధానం వల్ల,తీరా ప్రాంతాల్లో వ్యవసాయ క్షేత్రాలకు భూగర్భ జలాలు అడుగంటిపోయి వ్యవసాయ ఉత్పత్తులు దెబ్బతింటాయని అన్నారు.ఇసుక కొత్త పాలసి విధానం వల్ల ఆదివాసులకు ఎలాంటి ఉపాధి ఉండదని,5వ షెడ్యూల్డు ఏజెన్సీ ప్రాంతంలో పేసా చట్టానికి అనుగుణంగా ప్రభుత్వం విధి విధానాలు ఉండాలని,ఇసుక డీ సెల్టింగ్ కొత్త పాలసీ రద్దు చేసి,ఇసుక పాత విధానాలను కొనగించాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో ఆదివాసీ ప్రజలను ఏకమం చేసి మరో కొమరం భీం ఆదర్శంగా ఉద్యమానికి శ్రీకారం చుడతామని ప్రభుత్వన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బుగ్గ అరుణ్,పూనెం రవి కిరణ్,కోరం బన్నీ,బుగ్గ అశోక్,తదితరులు పాల్గొన్నారు.



# నవోదయ సీట్లలో అగ్రస్థానంలో సిద్ధార్థ హై స్కూల్

- **పాఠశాల ప్రధానోపాధ్యాయులు: కస్తూరి మౌనిక,రామ్ కిషోర్**

**గోవిందరావుపేట, మార్చి 17 (డి డి 9 వార్త):**

మండలం లోని పసర గ్రామంలోని సిద్ధార్థ హై స్కూల్, నవోదయ విద్యాలయ ప్రవేశాల్లో ఉమ్మడి వరంగల్ జిల్లాలో అగ్రస్థానాన్ని కొనసాగిస్తోంది. ఈ విషయాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కస్తూరి మౌనిక రామ్ కిషోర్ తెలిపారు.ఆయన మాట్లాడుతూ, గత సంవత్సరం కూడా అత్యధిక నవోదయ సీట్లు తమ పాఠశాల విద్యార్థులకే లభించాయని పేర్కొన్నారు. ఇదే సంప్రదాయాన్ని కొనసాగిస్తూ 2026 సంవత్సరంలో కూడా సిద్ధార్థ హై స్కూల్ విద్యార్థులు మొత్తం 12 నవోదయ సీట్లు సాధించడం గర్వకారణమని అన్నారు.విద్యార్థుల కృషి, ఉపాధ్యాయుల నిబద్ధత, తల్లిదండ్రుల సహకారంతో ఈ విజయాలు సాధ్యమయ్యాయని ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా విజయాన్ని సాధించిన విద్యార్థులను అభినందిస్తూ, భవిష్యత్తులో మరింత ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని ఆకాంక్షించారు.



# శ్రీరామనవమి ఉత్సవాలను విజయవంతం చేయాలి

- **భక్తులకు అసౌకర్యం కలగకుండా పకడ్బందీ ఏర్పాట్లు: జిల్లా కలెక్టర్ అంకిత్**
- **అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలి: ఎస్పీ రోహిత్ రాజు**




**భద్రాచలం, మార్చి 17 (డిడి9 వార్త)**

భద్రాద్రిలో నిర్వహించే శ్రీరామనవమి ఉత్సవాలను అత్యంత ప్రతిష్టాత్మకంగా, భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. మంగళవారం భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయంలో శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణం, పట్టాభిషేకం ఏర్పాట్లపై పోలీసు, రెవెన్యూ, దేవస్థానం మరియు ఇతర శాఖల అధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు.

భక్తుల సౌకర్యార్థం ముందస్తు ప్రణాళిక ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఉత్సవాలకు భారీగా భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున, జిల్లా ప్రతిష్టకు భంగం కలగకుండా సమగ్ర ప్రణాళికతో పనులు పూర్తి చేయాలన్నారు. ఆలయ పరిసరాలను ఆధ్యాత్మిక ఉట్టిపడేలా సుందరంగా తీర్చిదిద్దాలని, ప్రధాన రహదారులపై శుభ్రత పాటించాలని సూచించారు. భక్తులకు సరిపడా తాగునీరు, నాణ్యమైన ఆహారం అందుబాటులో ఉండేలా చూడాలని, హోటళ్లు మరియు అన్నదాన కేంద్రాలపై ఆహార భద్రతా అధికారులు నిరంతర నిఘా ఉంచాలని ఆదేశించారు. వైద్య, రవాణా సేవలు సిద్ధం వైద్య శాఖ ఆధ్వర్యంలో దర్శన లైన్ల వద్ద ప్రత్యేక శిబిరాలు, ఏరియా ఆసుపత్రిలో 30 పడకలు సిద్ధం చేయాలని కలెక్టర్ తెలిపారు. అత్యవసర సేవల కోసం అదనపు అంబులెన్స్‌లు, రక్త నిల్వలు అందుబాటులో ఉంచాలన్నారు. రవాణా పరంగా భక్తులకు ఇబ్బంది కలగకుండా ఆర్టీసీ అదనపు బస్సులు నడపాలని, విద్యుత్ అంతరాయం కలగకుండా జనరేటర్లు సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఐటీసీ ఆధ్వర్యంలో జరుగుతున్న బ్రిడ్జ్ లైటింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు.

**కట్టుదిట్టమైన భద్రత: ఎస్పీ రోహిత్ రాజు**

జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ.. భద్రతా పరంగా ఎక్కడా రాజీ పడకూడదని, సెక్టార్ల వారీగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి పర్యవేక్షించాలన్నారు. తలంబ్రాల పంపిణీ సమయంలో రద్దీని క్రమబద్ధీకరించాలని, ఉత్సవాల వేళ శాంతిభద్రతల దృష్ట్యా మద్యం దుకాణాలను మూసివేయాలని స్పష్టం చేశారు. అనుమతి లేని ఫ్లెక్సీలను తొలగించి, కేవలం ఆధ్యాత్మిక ప్రచారానికే ప్రాధాన్యత ఇవ్వాలని పంచాయతీ అధికారులను ఆదేశించారు. అనంతరం కలెక్టర్, ఎస్పీ కలిసి మిథిలా స్టేడియం మరియు మాడవీధులలో జరుగుతున్న పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, ఐటీడీఏ పీఓ రాహుల్, శిక్షణా కలెక్టర్ సౌరబ్ శర్మ, అదనపు కలెక్టర్లు వేణుగోపాల్, విద్యా చందన, ఏఎస్పీ విక్రాంత్ సింగ్, దేవస్థానం ఈఓ దామోదర్ రావు తదితరులు పాల్గొన్నారు.





# పేట్రేగి పోతున్న షైన్ హై స్కూల్ యాజమాన్యం ఆగడాలు!

- **'స్టూడెంట్ పాలసీల' పేరుతో వసూళ్ల టార్గెట్లు**
- **ఉపాధ్యాయులకు దారుణమైన వేధింపులు**
- **పాలసీలు చేస్తేనే కొలువు... లేకపోతే ఫట్**
- **గ్రామీణ విద్యార్థుల తల్లిదండ్రులే వారి టార్గెట్**
- **కన్నెత్తి చూడని విద్యాశాఖ అధికారులు**
- **మండల విద్యాశాఖాధికారికి ఫిర్యాదు చేసిన ఉపాధ్యాయులు**



**బోనకల్,మార్చి17,(డీడీ9 వార్త):**

విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పాల్సిన పాఠశాల, ఇప్పుడు ఉపాధ్యాయులను వేధించే అడ్డాగా మారింది. స్థానిక షైన్ హై స్కూల్ యాజమాన్యం మహిళా ఉపాధ్యాయులను దారుణంగా వేధింపులకు గురిచేస్తోందని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.ఈ మేరకు ఉపాధ్యాయులు మండల శాఖ అధికారికి సంచలన ఫిర్యాదు చేశారు.

**వసూళ్ల టార్గెట్లు ...జీతాల కోత!**

పాఠశాల యాజమాన్యం కొత్తగా ప్రవేశపెట్టిన 'స్టూడెంట్ పాలసీల' పేరుతో ఉపాధ్యాయులపై పెను భారం మోపుతున్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.

**లక్ష రూపాయల వసూలు:**

ఒక్కో ఉపాధ్యాయుడు కనీసం ఒక పేరెంట్ (తల్లిదండ్రుల) నుండి ఒక లక్ష రూపాయల వరకు పాలసీల పేరుతో వసూలు చేయాలని యాజమాన్యం నిర్దేశించినట్లు సమాచారం.

**జీతాల నిలిపివేత:**

ఈ అసాధ్యమైన టార్గెట్లను పూర్తి చేయని పక్షంలో, ఉపాధ్యాయులకు రావాల్సిన నెలవారీ జీతాలను ఆపివేస్తామని మేనేజ్‌మెంట్ బెదిరింపులకు దిగుతున్నట్లు బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**వ్యక్తిగత గోప్యతకు పాతర:**

డబ్బులు వసూలు చేయడం లేదన్న నెపంతో,మహిళా ఉపాధ్యాయుల వ్యక్తిగత ఫోన్ కాల్స్‌ను అక్రమంగా రికార్డ్ చేయడం, ఫోన్లను బలవంతంగా లాక్కొని అందరి ముందు మెసేజ్‌లను తనిఖీ చేయడం వంటి రాజ్యాంగ విరుద్ధమైన చర్యలకు యాజమాన్యం పాల్పడుతోందని ఉపాధ్యాయులు ఆరోపించారు.

**విద్యాశాఖాధికారికి వినతి పత్రం:**

సీనియర్ ఉపాధ్యాయులని కూడా చూడకుండా అనుచిత పదజాలంతో దూషించడం, మానసిక వేధింపులకు గురిచేయడం వల్ల పాఠశాలలో పని చేయలేని పరిస్థితి నెలకొందని వారు తెలిపారు. వెంటనే ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి, ఉపాధ్యాయులను వేధిస్తున్న యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని,తమకు రావలసిన జీతాలను ఇప్పించాలని బాధితులు విన్నవించారు.

**ఎంఈఓ వివరణ:**

షైన్ హై స్కూల్ ఉపాధ్యాయులు ఇచ్చిన వినతి పత్రంపై సమగ్ర విచారణ జరిపి జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాల మేరకు క్రమశిక్షణ చర్యలు తీసుకోనున్నట్లు ఎంఈఓ దామాల పుల్లయ్య తెలిపారు.






# కలకోటలో రంజాన్ తోఫా పంపిణీ చేసిన సర్పంచ్

**బోనకల్,మార్చి17,(డీడీ9 వార్త):**

ప్రేమను స్నేహాన్ని, ఆనందాన్ని వ్యక్తపరచడానికి ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా పేద ముస్లింలకు ప్రభుత్వం తరుపున ప్రతిష్టాత్మక రంజాన్ (తోఫా) కానుక ను మండలంలోని కలకోట గ్రామ పంచాయతీ ముస్లిం కాలనీ లో సర్పంచ్ పైడిపల్లి అనిత, వార్డు సభ్యులతో కలిసి ముస్లిం మత పెద్దల సమక్షంలో పేద ముస్లింలకు నూతన వస్త్రాలని మంగళవారం సాయంత్రం బహూకరించారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేద ముస్లింలకు కానుకలు ఇవ్వటం ద్వారా మానవ సంబంధాలు మెరుగుపరుచుకోవచ్చని ప్రతి కుటుంబంలో రంజాన్ ఆనందం పంచుకోవాలని ఆమె ఆకాంక్షించారు , సహజంగా రంజాన్ ఉపవాసం ముగిసిన తర్వాత ఈద్ సందర్భంగా కొత్త బట్టలను, మిఠాయిలను పేద ముస్లింలకు పంపిణీ చేయటం ఆనవాయితీగా వస్తుందని ఉప ముఖ్యమంత్రి వర్యులు భట్టి విక్రమార్కచొరవ తో మండల వ్యాప్తంగా ప్రభుత్వం నాణ్యమైన కానుకలు ఇస్తుందని ఆమె అన్నారు .ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు షేక్ హుస్సేన్ బీ, మేస్త్రి మౌలాబీ, షేక్ రంజాన్ బీ, వజీర్ బీ, మైనారిటీ నాయకులు షేక్ మస్తాన్, షేక్ నాగుల్ మీరా, షేక్ యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలకు దారి చూపిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర

- **3ఏళ్ల పీపుల్స్ మార్చ్ పాదయాత్ర గుర్తుగా కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్న కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు**

**బోనకల్,మార్చ్17,(డిడి9 వార్త):**

తెలంగాణ ఉప ముఖ్యమంత్రి ఆర్థిక విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలో తీసుకురావడం కోసం పీపుల్స్ మార్చ్ పాదయాత్ర పేరుతో 109 రోజులు పాదయాత్ర చేసి నేటికీ మూడు సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా పెద్దబీరవల్లి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం కాంగ్రెస్ పార్టీ నాయకులు కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు.

ఈ సందర్భంగా గ్రామ కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ...2023 మార్చి 16న ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గంలోని బజారహత్నూర్ మండలం పిప్పిరి గ్రామం నుంచి సీఎల్పీ నాయకుడిగా ప్రారంభించిన పాదయాత్ర, ఆదిలాబాద్ నుంచి ఖమ్మం వరకు 1364 కిలోమీటర్లు సాగిందన్నారు,ఈ ప్రయాణం కాంగ్రెస్ పార్టీపై నమ్మకం, విశ్వాసం, భరోసా పెంచి తెలంగాణలో ప్రజల ప్రభుత్వం ఏర్పడేందుకు మార్గం సుగమం చేసింది అన్నారు,పాదయాత్రలో ప్రజలు ఎదుర్కొంటున్న కష్టాలు, సమస్యలు ప్రత్యక్షంగా చూసిన సందర్భంలో ఇచ్చిన హామీలే నేడు సుపరిపాలనకు తొలి అడుగులుగా మారాయి అన్నారు. ఈ రోజు ప్రజల ఆశీస్సులతో ప్రజా ప్రభుత్వం కొలువుదీరిందని,నాడు పాదయాత్రలో ఏ కష్టాలనైతే కళ్లారా చూశారో, ఏ సమస్యలనైతే డైరీలో రాసుకున్నారో వాటన్నింటికీ పరిష్కారం చూపడమే నేడు భట్టి విక్రమార్క ఏకైక లక్ష్యం అన్నారు, మన వనరులు మనకే దక్కాలి, మన ఆదాయం మన పేదలకే చేరాలి. తెలంగాణను ప్రపంచంతో పోటీ పడేలా తీర్చిదిద్దుతూనే, అట్టడుగున ఉన్న ప్రతి మనిషికి సంక్షేమ ఫలాలు అందించటం కోసమే భట్టి విక్రమార్క కృషి చేస్తున్నారు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇన్చార్జ్ దేగల వేలాద్రి,గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉసికల సురేష్,గొడుగు కృష్ణ,పంది రామారావు,ఉసికల రమేష్,ఆళ్ల మురళి ,గొర్రెముచ్చు ఆనందరావు,ఆకం శ్రీను,కొరివి సురేష్,గంగాధర శ్రీను, పిట్టల రమేష్,పంది వీరబాబు,పంది అచ్చయ్య,పులగం వెంకటకృష్ణ,చిన్నబోయిన అప్పారావు,పంది నరసింహారావు,యండ్రాతి నరసింహారావు,బొల్లె పోగు ఏసు,ముత్తవరపు బుల్లయ్య,వేల్పుల శ్రీను,కుక్కల రవి కుమార్,బండి కొరవీర్,పిట్టల శ్రీను ,యండ్రాతి కృష్ణ,బోల్లెపోగు నాగేశ్వరరావు,యూత్ కాంగ్రెస్ నాయకులు పంది అవినాష్,ఆకం మహేష్, పంది రామకృష్ణ,ఇసన్నపల్లి కార్తీక్,కోటా ప్రవీణ్,ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.



# తూటిపల్లి అనంతమ్మకు ఘన నివాళులు ఆర్పించిన టీడీపి నాయకులు

**బోనకల్,మార్చి17,(డీడీ9 వార్త):**

మండల పరిధిలోని స్టేషన్ రావినూతల కు చెందిన తెలుగుదేశం నాయకులు తూటిపల్లి శ్రీనివాసరావు, వెంకట్రావుల మాతృమూర్తి తూటిపల్లి అనంతమ్మ ఇటీవల మరణించగా మంగళవారం దశదిన కర్మ సందర్భంగా అనంతమ్మ చిత్రపటానికి తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు రావుట్ల సత్యనారాయణ స్థానిక నాయకులతో కలిసి నివాళులర్పించారు. అనంతరం స్టేషన్ రావినూతలకు చెందిన రైల్వే వెంకటేశ్వర్లు మృతిచెందగా వారి పార్థివదేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. వారి కుటుంబానికి సంతాప సానుభూతి తెలియజేశారు. మధిర నియోజకవర్గ కేంద్రానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, రాష్ట్ర రైతు నాయకులు గంజి నారాయణ మృతిచెందగా నారాయణ పార్థిక దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రావినూతల 12వ వార్డ్ మెంబెర్ కట్టా శైలజ,తెదేపా నాయకులు మైనేని రవికుమార్,మాజీ మండల అధ్యక్షుడు తన్నీరు రవి,గంగూరి రాఘవరావు, మల్లెబోయిన శేఖర్,మండే పూడి మోహనరావు, బొగ్గవరపు రామచంద్రరావు, ఏసుపోగు నాగేశ్వరరావు,నంజలా శ్రీనివాసరావు,టిఆర్ఎస్ నాయకులు రెడ్డిబోయిన ఉద్దండు ,ఆకం శ్రీనివాసరావు,, స్థానికులు జొన్నలగడ్డ వెంకటేశ్వర్లు, ఆకం గోపాలరావు,పాల్గొన్నారు.



# ఇఫ్తార్ విందు ఏర్పాట్లను పరిశీలించిన మైనార్టీ జిల్లా జనరల్ సెక్రెటరీ ఎస్కే జానీ పాషా

- **ముస్లిం కమ్యూనిటీ మండల అధ్యక్షులు షేక్ మహబూబ్ పాషా**
- **పాల్గొన్న మైనార్టీ విభాగం మండల అధ్యక్షులు ఎస్కే షాజహాన్**

**బోనకల్,మార్చి17,(డీడీ9 వార్త):**

మండల కేంద్రంలో బుధవారం నిర్వహించనున్న ఇఫ్తార్ విందు ఏర్పాట్లను జిల్లా మైనార్టీ జనరల్ సెక్రటరీ జానీ పాషా, బోనకల్ మండల మైనార్టీ అధ్యక్షులు ఎస్కే షాజహాన్, మండల ముస్లిం కమ్యూనిటీ అధ్యక్షులు మహబూబ్ పాషా ,మైనార్టీ మత పెద్దలతో కలిసి పరిశీలించారు. కార్యక్రమం సజావుగా జరిగేలా తీసుకుంటున్న చర్యలను పరిశీలించి ముస్లిం సోదరులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని వసతులు కల్పించాలని మత పెద్దలతో కలిసి పరిశీలించారు, ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో బోనకల్ మండలంలోని అన్ని గ్రామాల మైనార్టీ సోదరులు హాజరయ్యే అవకాశం ఉన్నందున తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు దస్తగిరి, రఫీ, బాబు, తదితరులు పాల్గొన్నారు



# మున్సిపాలిటీ అధ్యక్షునిగా రాకేష్ యాదవ్

**డీ డీ 9 వార్త, ములుగు :**

భారతీయ జనతా పార్టీ ములుగు మున్సిపాలిటీ అధ్యక్షులుగా ఇమ్మడి రాకేష్ యాదవ్ ను నియమించారు. హైదరాబాద్ లోని బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ రాజ్యసభ సభ్యులు గరికపాటి మోహన్ రావు నివాసంలో మర్యాద పూర్వకంగా కలువడం జరిగింది. ఈ సందర్భంగా గరికపాటి మోహన్ రావు మాట్లాడుతూ ములుగు మున్సిపాలిటీలో బీజేపీ పార్టీని అన్ని డివిజన్ల లో బలోపేతం చేయాలనీ, ములుగు పట్టణం లో నెలకొన్న ప్రజా సమస్యలపై పోరాటాలు చేస్తూ రాబోయే రోజుల్లో ఎన్నికలు ఎప్పుడొచ్చిన బీజేపీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని సూచించడం జరిగింది.



# పోషకాహార లోపం లేని ములుగు జిల్లాను నిర్మించడమే మన లక్ష్యం..

- **బాల్య వివాహం ఓ అనాగరిక చర్య...**
- **బాధ్యులపై చట్టపరమైన చర్యలు తప్పవు..**
- **ICDS ప్రాజెక్ట్ వెంకటాపురం అధికారి k.ముత్తమ్మ.**

**మార్చ్ 17 డిడి 9 వార్త వెంకటాపురం.**

మంగళవారం వెంకటాపురం మండల కేంద్రంలోని ICDS ప్రాజెక్టు వెంకటాపురం కార్యాలయంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక, 99 రోజుల ప్రత్యేక కార్యాచరణ లో భాగంగా మహిళాభివృద్ధి & శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ICDS వెంకటాపురం ప్రాజెక్టు పరిధిలోని అన్ని గ్రామాల నూతన సర్పంచ్ లకు, సూపర్వైజర్లకు, అంగన్వాడీ టీచర్లకు ఈ సందర్భంగా పౌష్టికాహార మిషన్ పోషణ్ 2.0 కార్యక్రమం మరియు బాల్య వివాహం బతుకు ఆగం అనే అంశాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరిగింది. అలాగే మహిళాభివృద్ధి & శిశు సంక్షేమ శాఖ పరిధిలోని వివిధ విభాగాల ఆధ్వర్యంలో జిల్లాలో నిర్వహిస్తున్న వివిధ కార్యక్రమాలు మరియు సేవలపై అవగాహనకోసం ఈ శిక్షణా కార్యక్రమాన్ని ఏర్పాటుచేయడం జరిగింది. ఈ సందర్భంగా పోషకాహారంతో ఆరోగ్యకరమైన చిన్నారులు మాత్రమే కాకుండా, ఆరోగ్యవంతమైన సమాజం తయారవుతుందని అది మన దేశ అభివృద్ధి సూచికగా నిలుస్తుందని అన్నారు. ఆరోగ్యవంతమైన రేపటి సమాజాన్ని తయారుచేసే గురుతర బాధ్యత అంగన్వాడీ టీచర్ల మీద ఉందని, కావున వారంతా అంకిత భావంతో విధులు నిర్వర్తించాలని సూచించారు. అనంతరం గ్రామ స్థాయిలో అంగన్వాడీల పనితీరును మెరుగు పరిచే ఉద్దేశ్యంతో ప్రభుత్వం అంగన్వాడీ స్థాయి లో ALMS కమిటీలను ఏర్పాటు చేయడం జరుగుతుందని, గ్రామ సర్పంచ్ ఛైర్పర్సన్ గా ఉన్న ఈ కమిటీ మిగతా సభ్యుల సహకారంతో గ్రామస్థాయిలో అంగన్వాడీలలో సౌకర్యాల మెరుగు, అంగన్వాడీల పనితీరు, వారు అందించే సేవలను సమీక్షించడం జరుగుతుందని తెలిపారు అన్నారు. గ్రామ స్థాయిలో ఈ కమిటీ ఆధ్వర్యంలో "అమ్మ మాట అంగన్వాడీ బాట" అనే కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని, అలాగే గ్రామ స్థాయిలో లోప పోషణతో బాధపడుతున్న బాలలను గుర్తించి, వారి కుటుంబ సభ్యులకు ఆయా పిల్లలు సాధారణ స్థాయికి వచ్చేలా అంగన్వాడీ ద్వారా అందించే పౌష్టికాహారాన్ని ఎలా వినియోగించుకోవాలి అనే విషయాలను అవగాహన కల్పించాల్సి ఉంటుందని తద్వారా గౌరవ స్త్రీ & శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు శ్రీమతి డా. దానసరి అనసూయ @ సీతక్క గారు నిర్దేశించిన ట్లు, మా జిల్లా కలెక్టర్ శ్రీ దివాకర TS గారి పర్యవేక్షణ లో పోషకాహార లోపం లేని ములుగు జిల్లాను సాధించడం సాధ్యం అవుతుందని అన్నారు. దీనికి గ్రామ స్థాయిలో సర్పంచ్ లు మరియు ఇతర ప్రజా ప్రతినిధులు, అలాగే అధికార యంత్రాంగం సమన్వయం తో పనిచేయాల్సిన అవసరం ఉంటుందని తెలిపి తెలంగాణా ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా తీసుకు వచ్చిన ఈ 99 రోజుల ప్రణాళికలో భాగంగా మహిళాభివృద్ధి & శిశు సంక్షేమశాఖ తరపున నిర్వహించబోవు వివిధ కార్యక్రమాలను గూర్చి వివరించారు. ఆ తదనంతరం జిల్లా బాలల పరిరక్షణ విభాగము అధికారి (DCPO) J.ఓంకార్ గారు మాట్లాడుతూ గౌరవ స్త్రీ & శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు శ్రీమతి డా. దానసరి అనసూయ @ సీతక్క గారు మన తెలంగాణా రాష్ట్రం లో బాల్య వివాహాలను నిర్మూలించాలని సకల్పించారని, దీనికోసం బాల్య వివాహం బతుకు ఆగం అనే పేరు రాష్ట్ర వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలను ఏర్పాటుచేయాలని ఆదేశించారని అందులో భాగంగానే బాల్య వివాహాలపై ఈ బాల్య వివాహం బ్రతుకు ఆగం అనే ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ముఖ్యంగా గ్రామ స్థాయిలో ఒక్క బాల్య వివాహాలే కాకుండా పిల్లలకు సంబంధించి ఎన్నో సమస్యలుంటాయని, ఆ సమస్యలన్నింటికి గ్రామ స్థాయిలోనే చట్టపరమైన పరిష్కారం లభించేలా గ్రామ స్థాయి బాలల హక్కుల పరిరక్షణ కమిటీని పని చేయాల్సి ఉంటుందని అన్నారు. గ్రామ స్థాయి బాలల పరిరక్షణ కమిటీకి ఛైర్పర్సన్ గా గ్రామ సర్పంచ్ వ్యవహరిస్తారని, కన్వీనర్ గా స్థానిక అంగన్వాడీ టీచర్ ఉంటారని, అలాగే గ్రామం లోని వివిధ ప్రజా ప్రతినిధులు, అధికారులు మరియు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, మత పెద్దలు సభ్యులుగా ఉంటారని వివరించారు. ఈ కమిటీలు గ్రామ స్థాయిలో బాల్య వివాహాలు జరుగకుండా అడ్డుకుంటాయని, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు కృషి చేస్తాయని, బాలల పై ఏ విధమైన వేధింపులు జరుగకుండా గ్రామంలో అవగాహన కల్పిస్తాయని తెలపడం జరిగింది. గ్రామ స్థాయిలో బాల్యవివాహాల నిరోధం లో ముఖ్య పాత్ర VCPC లదేనని, కావున సర్పంచ్ లు తమ తమ గ్రామాల్లో బాల్య వివాహాల నిర్మూలనకోసం పాటుపడి మన ములుగు జిల్లాను బాల్య వివాహ రహిత జిల్లా గా రూపుదిద్దడంలో కీలక పాత్ర పోషించాలని కోరారు. ఆ తరువాత CHL సిబ్బంది మాట్లాడుతూ ఆపత్కాలంలో ఉన్న చిన్నారుల సహాయం మరియు రక్షణ కి 1098/112 టోల్ ఫ్రీకి కాల్ చేయాలి అనే విషయాన్ని వివరించారు. అనంతరం సఖి సిబ్బంది సఖి ఆధ్వర్యంలో అందించే 5 రకాల సేవలను గూర్చి వివరించారు. ఆ తదుపరి జిల్లా మహిళా సాధికారత కేంద్రం సిబ్బంది వివిధ కేంద్ర & రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అమలవుతున్న వివిధ మహిళా సాధికారత పథకాలను గూర్చి ఈ కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ లకు మరియు అంగన్వాడీ టీచర్లకు వివరించడం జరిగింది. చివరగా ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సాధికారా కేంద్రం ములుగు ఆధ్వర్యంలో రూపొందించిన వివిధ బాలల హక్కులు & మహిళా హక్కులు అలాగే చైల్డ్ లైన్, సఖి మరియు ఇతర టోల్ ఫ్రీ నెంబర్ల కి సంబంధించిన అవగాహన పోస్టర్లను CDPO K. ముత్తమ్మ గారు ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ICDS వెంకటాపురం ప్రాజెక్ట్ పరిధి లోని రెండు మండలాలలోని వివిధ గ్రామాల సర్పంచ్ లు, వివిధ సెక్టార్ల పరిధి లోని సూపర్వైజర్లు, చంద్రకళ,సుప్రియ, మనోరమ, అంజమ్మ, మరియు శాంతి ,DCPU సిబ్బంది LCPO D. సంజీవ. సోషల్ వర్కర్ సుమన్,CHL సిబ్బంది V. సుదర్శన్,సఖి (OSC),కేసు వర్కర్ మౌనిక.DHEW స్రవంతి.క్షేత్ర స్థాయి సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు, ICDS కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.







# బీఆర్ఎస్ పార్టీ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి

**పాలకుర్తి మార్చి 17(డిడి 9 వార్త)**

రాయపర్తి మండలం ఊకల్ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ కార్యకర్త మంద ఉపేంద్ర ఇటీవల అనారోగ్యంతో మరణించగా ఈ రోజు వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఈ సందర్భంగా ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ బాధలో ఉన్న కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులకు సూచిస్తూ అవసరమైన సహాయం అందించేందుకు సిద్ధంగా ఉన్నామని అన్నారు ఈ కార్యక్రమం లో మండల పార్టీ నాయకులు, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మార్వోను మర్యాదపూర్వకంగా కలిసిన ప్రజాప్రతినిధులు, బంజారా నాయకులు.

**జనగామ మార్చి 17(డిడి 9 వార్త )**

జనగామ జిల్లా రఘునాథపల్లి మండలానికి నూతనంగా విచ్చేసిన ఎమ్మార్వో రాజేష్ రెడ్డిని మండల ప్రజాప్రతినిధులు మరియు బంజారా నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎల్ జాక్ (LJAC) జిల్లా కన్వీనర్ కొర్ర రాజేందర్ నాయక్, బంజారా సర్పంచ్లు గూగుల్ మోతిలాల్ నాయక్, భూక్య శ్రీను నాయక్, కేతావత్ ఈర్య నాయక్, మండల సీనియర్ నాయకులు ఈర్య నాయక్, మాలోతు రాందాస్, జి. ప్రకాష్, తులచ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు ఎమ్మార్వోకి శుభాకాంక్షలు తెలియజేశారు. మండలంలోని గ్రామపంచాయతీలు మరియు తండాల నుండి వచ్చే ప్రజా సమస్యల పరిష్కారంలో చురుకుగా స్పందించాలని కోరారు. ముఖ్యంగా మరుమూల ప్రాంతాల నుండి వచ్చే బంజారా సోదరులకు కార్యాలయ సేవలు సులభంగా అందేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అలాగే ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, సమస్యలను వేగంగా పరిష్కరించేందుకు కృషి చేయాలని ఎమ్మార్వోని కోరినట్లు తెలిపారు. మండల అభివృద్ధి కోసం తమ వంతు సహకారం అందిస్తామని నాయకులు హామీ ఇచ్చారు.



# ప్రజాపాలనప్రగతి,,,కాటాపురంకు పురోగతి!!

- సబ్ టేషన్ లొ 3,15 ఎం వి ఎ ట్రాన్స్ ఫార్మర్లు ఏర్పాటు,,,
- 99రోజులకార్యక్రమంలొవిద్యు త్ లోవొల్టేజి పరిస్కారం,,
- ఈగ్రామానికి ప్రత్యేకంగాలోవొ ల్టేజిని అరికట్టుటకు,,,
- ట్రాన్స్ ఫార్మర్లనుప్రారంభించిన సర్పంచు దిడ్డిమొహన్ రావు,,
- ఇకనుంచి విద్యుత్ సమస్య తలెత్తకుండా ఇవి దోహదం,,

ఎస్ ఈ ఆనందం ప్రత్యేకచొర వతొ ఏర్పాటు,,,



**ఏటూరునాగారం క్రైం డిడి9వార్త మార్చి 17**

ప్రజాపాలన ప్రగతిలొ బాగంగా 99 రోజుల కార్య క్రమంలొ గ్రామాలకు విద్యుత్ వెలుగుల ప్రగతి కలుగుతున్నాయి,,ఇందులొ బాగంగా తాడ్వాయి మండలం లోని కాటాపురంలొ ఉన్నటివంటి విద్యుత్ సబ్ స్టేషన్ లొ ఫిషర్ చానల్ లోవొల్టేజిని అరికట్టెం దుకోసం 3,,15 ఎం వి ఎ శక్తిగల రెండు ట్రాన్స్ ఫా ర్మర్లను ఏర్పాటు చేయించినట్లు ట్రాన్స్ కొ ఎన్ పి డి ఎల్ ఎస్,, ఈ ఆనంద్ కృషితొ తెప్పించారని డి ఈ పుల్సం నాగేశ్వర్ రావు తెలిపారు, ఈట్రాన్స్ ఫార్మర్ల ఏర్పాటుతొ కాటాపురం టౌన్ కు విద్యుత్ సమస్య లేకుండా ఉంటుందని తెలిపారు, అంతెకాకుండా మరొక ట్రాన్స్ ఫార్మర్ ద్వార ఈగ్రామం పరిదిలొని గ్రామపంచాయితీలకు విద్యుత్ సరఫరా అందిస్తా యన్నారు, ఈ ట్రాన్స్ ఫార్మర్లను గ్రామాన్ని దృష్టిలొ ఉంచుకుని వీటిని ఏర్పాటుచేసినట్లు సూచించారు,,

**ట్రాన్స్ ఫార్మర్లనుప్రారంభించి నసర్పంచుదిడ్డిమొహన్ రావు**

కాటాపురంలొని సబ్ స్టేషన్ లొ విద్యుత్ ట్రాన్సఫా ర్మర్లను సర్పంచు దిడ్డిమొహన్ రావు ప్రారంభించా రు ఈసం దర్బంగా ఆయన మాట్లా డుతు ఎన్పిడిసి ఎల్ ఉన్నతాధికారుల ప్రత్యేక చొరవతొ విద్యుత్ సమస్య పరిస్కారం అవుతుందన్నారు చాలాకా లంగా ఈసమస్యతొ గ్రామస్తులు,,రైతులు ఇబ్బం దులు పడేదన్నారు ఎస్ ఈ పెద్దసారు చొరవ, డి ఈ పుల్సంనాగేశ్వర్ రావు పట్టుదలతొ ఈట్రాన్స్ ఫార్లను తెప్పించడ ఎంతొగొప్పవి షయం అన్నారు అంతెకాకుం డా కాటాపురం కు ఇకనుంచి కాటాపు రంకు నిరంతర విద్యుత్ వెలుగు ఉంటా యన్నారు ఈక్రమంలొ చుట్టు పక్కల గ్రామపంచాయితిలకు కూడ నిరంతర విద్యుత్ వెలుగులు సరఫరా అయెం దుకు వీలుక లుగుతుం దన్నారు ఎన్పిడిసి ఎల్ ఎస్ ఈ ,,,డి ఈ పుల్సం నాగేశ్వర్ రావులకు ప్రత్యేక దన్య వాదాలు తెలిపారు,,ట్రాన్స్ కొ మండలస్తాయి అధికా రులు, కాటాపురం గ్రామస్థాయి సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు,

**హజరైన ట్రాన్స్ కొ అధికారు లు,,గ్రామస్తులు,,,!!**

కాటాపురంలొని సబ్ టేషన్ లొ ట్రాన్స్ ఫార్మర్ల ఏర్పాటుకు ట్రాన్స్ కొ అధికారులు సిబ్బంది మేడిశె ట్టిరమణయ్య ,నర్సింంరావు ,,సతీష్ కుమార్,అమీర్ పాషా,, హరీష్,,మకుందం,,గ్రామస్తులు గడ్డంసత్యం విజయ్,,రాజు తదితరులు,





## జర్నలిస్ట్ సత్యనందం,పెంటులను పరామర్శించిన సిపిఎం నాయకులు

**బోనకల్,మార్చి17,(డీడీ9 వార్త):**

మండల పరిధిలో గోవిందపురం గ్రామానికి చెందిన బోనకల్ మండలం రిపోర్టర్ మంద సత్యానందంను పెంట్ సాహెబ్ లను పెద్దబీరవల్లి సిపిఎం సీనియర్ నాయకులు చింతలచెరువు కోటేశ్వరరావు,సిపిఎం మధిర డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు వారి ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు,త్వరగా కోలుకోవాలని ఆశాభావం వ్యక్తం చేశారు. పరామర్శించిన వారిలో సీపిఎం సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ మాదినేని నారాయణ,సర్పంచ్ మందా కరుణ,ఉప సర్పంచ్ కారంగుల చంద్రయ్య,ఎక్స్ ఎంపిటిసి జొన్నలగడ్డ సునీత,నల్లమోతు వాణి,ఆదూరి అంజమ్మ,పదవ వార్డ్ నెంబర్ ముత్తారపు రవి,ఏసుపోగు బాబు,మంద జాను తదితరులు పాల్గొన్నారు.



## విద్యుత్ ఘాతంతో వ్యక్తికి తీవ్ర గాయాలు...

**మార్చి 17 డిడి 9 వార్త వెంకటాపురం.**

వెంకటాపురం మండలం సుడిబాక గ్రామములో.. మంగళవారం రాత్రి మడప భాస్కర్ వయస్సు (27) విద్యుత్ ఘాతంతో తీవ్ర గాయాలు కాగా గుర్తించిన గ్రామస్తులు హుటాహుటిన వెంకటాపురం ప్రాథమిక వైద్యశాలకు తరలించగా పరీక్షించిన వైద్యులు మెరుగైన చికిత్స కోసం ములుగు తరలించారు. ఈ సంఘటనపై పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.





## వినాయకపురం ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందులో పాల్గొన్న బిర్రం. వెంకటేశ్వరరావు...





- ముస్లిం సోదరులకు అతి పవిత్ర మాసంగా చెప్పబడే రంజాన్ నెలలో కఠోర ఉపవాసం చేసే ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇచ్చిన బిర్రం..

**అశ్వరావుపేట:మార్చి 17 ( డిడి 9వార్త)**

ఈ సందర్భంగా వినయకపురం కాలనీలో గల మసీద్ లో ముస్లిం మత గురువులతో ప్రత్యేక ప్రార్ధనలు చేసి వారితో కలిసి ఇఫ్తార్ విందు చేసినారు. ప్రేమను స్నేహాన్ని ఆనందం వ్యక్తపరచడానికి ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా రంజాన్ మాస ముస్లింలకు ఇఫ్తార్ విందు మంగళవారం ముస్లిం సోదరులతో మత పెద్దల సమక్షంలో కానుకలు అందజేశారు ఈ ఇఫ్తార్ విందు ద్వారా మానవ సంబంధాలు మెరుగుపరుచుకోవచ్చని ప్రతి కుటుంబంలో రంజాన్ ఆనందం పంచుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు sk మహ్మద్ ఖశిం,Sd హఫీజ్,sk వలిపాషా ,sk పాషా,sk అన్వర్,sk ఖాదర్,sk జిలానీ,sk షుకుర్ , Sd సయ్యద్ లాల్,sk అబ్దుల్ రెహ్మాన్ (చిన్నపెంటు),sk బాష్లి ,sk యాకూబ్ పాషా(బబ్లూ),sk అహ్మద్ ,sk మజీద్,sk మౌలాలి,sk జిలానీ ,sk అఫ్జల్ ,పాల్గొన్నారు వీరితో పాటు గ్రామస్తులు పొట్టా రాజులు,ఉప్పల ప్రసాద్,ఉప్పల మురళి, దిడ్డి వీరబాబు,మారుతి లక్ష్మణరావు పాల్గోన్నారు.



## తాడిపత్తి హారిక జన్మదినం సందర్భంగా శాంతి నిలయంలో అన్నదాన కార్యక్రమం

- జన్మదినం సందర్భంగా అన్నదాన కార్యక్రమం అభినందనీయం
- సర్పంచ్ జ్యోతి కొండ..

**బోనకల్,మార్చి17,(డీడీ9 వార్త):**

బోనకల్ గ్రామంలోని శాంతి నిలయంలో తాడిపత్తి హారిక (యుఎస్ఏ) జన్మదిన వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా హారిక కుటుంబ సభ్యులు శాంతి నిలయంలో కేక్ కట్ చేసి ఆనందంగా జన్మదిన వేడుకలను జరుపుకున్నారు.శాంతి నిలయంలో మానసిక వికలాంగులకు బాలికలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంపై బోనకల్ గ్రామ సర్పంచ్ బానోతు జ్యోతి కొండ మాట్లాడుతూ... జన్మదినం సందర్భంగా ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో అభినందనీయం అన్నారు. ఈవేడుకల్లోబోనకల్ మాజీప్రజాప్రతినిధులు,గ్రామ పెద్దలు పాల్గొన్నారు...



## జాతీయ పకృతి వ్యవసాయ మిషన్ రైతు శిక్షణా కార్యక్రమం...

**అశ్వరావుపేట:మార్చి 17 (డిడి 9 వార్త)**

అశ్వరావుపేట మండలం నారాయణపురం రైతు వేదిక దగ్గర జాతీయ పకృతి వ్యవసాయ మిషన్ రైతు శిక్షణ కార్యక్రమం రెండు గ్రామ పంచాయతీల నందిపాడు, అనంతరం క్లస్టర్ పరిధిలో డిజిటల్ శిక్షణ తరగతులు *ఏ ఈ ఓ లు షకీరా బేగం *రవీంద్ర అధ్యక్షతన తరగతులు నిర్వహించారు. ఇప్పటికే ప్రకృతి వ్యవసాయం చేస్తున్న మల్లాయగూడెం మాజీ సర్పంచ్ దారా ప్రసాద్ రైతులకు సలహాలు సూచనలు ఇచ్చినారు. డిజిటల్ శిక్షణా తరగతులకు నారాయణపురం సర్పంచ్ మడకం.కుమారి ఆంధ్రయ, నందిపాడు సర్పంచ్, మల్లాయిగూడెం సర్పంచ్, అనంతరం సర్పంచ్లు ప్రజా ప్రతినిధులు, రైతులు ,అధిక సంఖ్యలో పాల్గొన్నారు




## అంజయ్య ఆకాల మరణం దురదృష్టకరం

- మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి డిడి9వార్త(మార్చి17):::**

నిన్నటి రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కేశంపేట మండలం సంతాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ బిజారం అంజయ్య పార్థివదేహం వద్దకు మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ చేరుకొని పుష్పాంజలి ఘటించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించిన ఆయన, అంజయ్య గారి అకాల మరణం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని తెలిపారు. గ్రామ ప్రజల కోసం ఆయన చేసిన సేవలు ఎప్పటికీ మరువలేనివని పేర్కొన్నారు. ఈ దుఃఖ సమయంలో కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.







# వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన పర్ణశాల సర్పంచ్ వాగే ఖాదర్ బాబు.

**దుమ్ముగూడెం మార్చి 17 డి డి 9 వార్త**

దుమ్ముగూడెం మండలం పర్ణశాల గ్రామపంచాయతీ పరిధిలో 2026 27 ఆర్థిక సంవత్సరానికి గాను గ్రామపంచాయతీ సాధారణ నిధులు రూ 8.50.000 లు చేపట్టబోవు పలు అభివృద్ధి పనులకు పర్ణశాల గ్రామపంచాయతీ సర్పంచ్ వాగే ఖాదర్ బాబు మంగళవారం శంకుస్థాపనలు చేశారు. త్వరలో జరగనున్న సీతారాముల కళ్యాణంని పురస్కరించుకొని భక్తులకు పర్ణశాల గ్రామస్తులకు త్రాగు నీటి యద్దడి తలెత్తకుండా ఉండేందుకు 3.5 లక్షల రూపాయల తో గ్రామ పంచాయతీ కార్యలయం నుండి ట్యాంక్ వరకు పైపు లైను పనులను శంకుస్థాపన చేసి ప్రారంభించారు. వేసవికాలం నీటి ఎద్దడిని అధిగమించేందుకు ముసలిమడుగు కనితి వారి గుంపు, సీతానగరం జయంతి కాలనీ, సీతానగరం తెల్లం వారి గుంపు, లక్ష్మీ నరసింహారావుపేట వ్యవసాయ పొలాల వద్ద, పెద్ద బండి రేవు గ్రామం దబ్బా బాబురావు ఇంటి వద్ద చేతి పంపు నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ వాగే ఖాదర్ బాబు మాట్లాడుతూ ప్రముఖ పుణ్యక్షేత్రం కలిగిన పర్ణశాలకి వేలాదిమంది భక్తులు అనేక ప్రాంతాల నుండి వస్తున్నందున మంచినీటి సమస్య తలెత్తకుండా గ్రామపంచాయతీ నిధులు కేటాయించి ప్రత్యాన్మా య త్రాగునీటి ఏర్పాట్లు చేపడుతున్నట్లు, గ్రామాలలో త్రాగునీటి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తూ పనులు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ వాగే శ్రీధర్, వార్డు సభ్యులు సిహెచ్ మిత్ర, కురుసం ముత్యాలక్క, పూనెం.కవిత, మట్ట సమ్మక్క, బిఆర్ఎస్ పార్టీ రైతు మండల నాయకులు జోగా వెంకటరమణ(బుజ్జి) మాజీ ఉపసర్పంచ్ సోయం.నరసింహారావు నాయకులు గోసంగి కిరణ్, అప్పన సుధాకర్, సోయం పెద్ద నరసింహారావు, పూనం నరసింహారావు, పూనెం. గోపాలకృష్ణ దబ్బా. బాబురావు కొప్పుల నారాయణ, ఈటె చిన్న శ్రీను, మాజీ వార్డు సభ్యులు కొప్పుల రమణమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# మొద్దులగూడెంలో,ఉచిత కంటి వైద్యశిబిరం విజయవంతం

- **సర్పంచ్ భుక్య సుమలత**

**గోవిందరావుపేట, మార్చి 17( డి డి 9 వార్త)**

పసర గ్రామపంచాయతీ పరిధిలోని మొద్దులగూడెం గ్రామంలో నిర్వహించిన ఉచిత కంటి పరీక్షల శిబిరం విజయవంతమైందని, పస్రా గ్రామ సర్పంచ్ భూక్య సుమలత తెలిపారు. వరంగల్ శరత్ ఐ హాస్పిటల్ ఆధ్వర్యంలో జరిగిన ఈ శిబిరం ప్రజల్లో విశేష స్పందనను సంతరించుకుంది. ఈ శిబిరాన్ని సర్పంచ్ భూక్య సుమలత ప్రారంభించారు. ఈ సందర్భంగా,సుమలత మాట్లాడుతూ మారుమూల గ్రామాలలో ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నహాస్పటల్ వారికి, సిబ్బందికి గ్రామంలోని ప్రజల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. గ్రామంలోని వృద్ధులు, మహిళలు, ఇతర గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కంటి పరీక్షలు చేయించుకున్నారు. వైద్య బృందం ప్రతి ఒక్కరిని పరీక్షించి, కంటి సమస్యలను గుర్తించి తగిన సూచనలు, చికిత్స మార్గాలను తెలియజేశారు. ఈ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ, గ్రామానికి వచ్చి ఉచితంగా వైద్య సేవలు అందించడం ఎంతో ఉపయుక్తంగా ఉందని తెలిపారు. ముఖ్యంగా వృద్ధులకు ఈ శిబిరం ఎంతో మేలు చేసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో తోడుసు కుమార్, కొండయ్య, తండ రవి, రతన్, లక్ష్మీనారాయణ, ధార్ల శీను తదితరులు పాల్గొన్నారు.



# నూతన విద్యుత్,సౌర విద్యుత్ ఉపకేంద్రం ఉత్పత్తి పనులు పరిశీలన

- **విద్యుత్ ఎన్పీడీసీఎల్ చీఫ్ ఇంజనీర్ ఆపరేషన్ కె.రాజు చౌహాన్**

**బోనకల్,మార్చి17,(డీడీ9 వార్త):**

మండల పరిధిలోని చిరునోముల, బ్రాహ్మణపల్లి గ్రామాలలో గల నూతన 33/11 కెవి విద్యుత్ ఉపకేంద్రాల పనులను పరిశీలించి అనంతరం మండల కేంద్రంలో గల ఎస్సార్ కళ్యాణ మండపం నందు మంగళవారం నాడు టిజి ఎన్పీడీసీఎల్ చీఫ్ ఇంజనీర్ ఆపరేషన్ కె.రాజు చౌహాన్ సూపర్డెంట్ ఇంజనీర్, డివిజనల్ ఇంజనీర్, అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ , అసిస్టెంట్ ఇంజనీర్,సబ్ ఇంజినీర్లు, ఎన్పీడీసీఎల్ సిబ్బంది మరియు వెండర్లతో సమన్వయ సమావేశం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ నూతన విద్యుత్ ఉప కేంద్రాలను మరియు సౌర విద్యుత్ ఉత్పత్తిని పనులు త్వరగా పూర్తి చేయాలని విద్యుత్ వ్యవస్థ సామర్థ్యాన్ని మెరుగుపరచడం, సాంకేతిక అంశాలపై చర్చించడం, భద్రతా ప్రమాణాలు పాటించడం మరియు పనుల అమలును వేగవంతం చేయడం వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. అన్ని సంబంధిత అధికారులు వెండర్లు సమన్వయంతో పనిచేసి, పనులను త్వరగా పూర్తి చేయాలని వారు సూచించారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా సూపర్డెంట్ ఇంజనీర్ ఈ.శ్రీనివాసా చారి,డివిజనల్ ఇంజనీర్స్ ఎంఆర్ టి బద్రు పవర్,మధిర డివిజనల్ ఇంజనీర్ బి.శ్రీనివాసరావు,ఏడీఈ బోనకల్ వైవీ ఆనంద్ కుమార్,ఏఈటి మనోహర్,సబ్ ఇంజనీర్లు బోనకల్ విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.




# రంజాన్ తోఫాను అందించిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కి కృతజ్ఞతలు

- **ముస్లిం మైనార్టీ నాయకులు**

**బోనకల్,మార్చి17,(డీడీ9 వార్త):**

పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా పేద ముస్లిం కుటుంబాలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందజేసిన తోఫాలను జానకిపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మైనార్టీ విభాగం అధ్యక్షులు షేక్ ఉస్మాన్ పాషా ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముస్లిం ఐక్య సంఘం మండల అధ్యక్షులు షేక్ మహబూబ్ పాషా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందించిన రంజాన్ తోఫాలు నాణ్యమైనవి గా ఉన్నాయని, మండల వ్యాప్తంగా ముస్లిం సోదర సోదరీమణులు సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. గతంతో పోల్చుకుంటే నాణ్యమైనవన్నారు, మధిర నియోజకవర్గంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధిక సంఖ్యలో మంజూరు చేసినందున గ్రామాలలో ఎక్కడ ఇబ్బంది లేకుండా అన్ని కుటుంబాలకు పంపిణీ జరిగిందని హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకి మండల ముస్లిం సమాజం పక్షాన కృతజ్ఞతలు తెలియజేశారు.మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో రంజాన్ తోఫా లను పూర్తిస్థాయిలో పంపిణీ చేయుటకు నేడు మండల కేంద్రంలో రైతు వేదిక ప్రాంగణం నందు సాయంత్రం ఆరు గంటలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు కార్యక్రమం పూర్తి స్తాయిలో విజయవంతం అగుటకు మండల తాహసిల్దార్ గుర్రం సుధీర్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాలి దుర్గారావు,కాంగ్రెస్ పార్టీ నాయకులు పైడిపల్లి కిషోర్,కర్నాటి కోటి,పిల్లలమర్రి నాగేశ్వరరావు,మండల కాంగ్రెస్ మైనారిటీ విభాగం అధ్యక్షులు షేక్ షాజహాన్ పర్యవేక్షిస్తు , సహకరిస్తున్నారని అన్నారు.రేపు మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున నిర్వహించే ఇఫ్తార్ విందుకు అన్ని శాఖల మండల అధికారులు,అన్ని పార్టీల మండల అధ్యక్షులు,ప్రజా ప్రతినిధులు , పాత్రికేయులు ముస్లిం సోదరులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మక్కా ఈ మజీద్ కమిటీ ఉపాధ్యక్షులు షేక్ రఫీ, కార్యదర్శి షేక్ సిపాయి బాబా, షేక్ వలియాస తదితరులు పాల్గొన్నారు.




# అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

**గుండాల, మార్చి 17 (డి డి 9 వార్త):**

నాలుగు రోజులుగా కనపడకుండా పోయిన మాదాల వెంకన్న మృతదేహం నర్సాపురం కన్నాయిగూడెం సమీపంలోని మొక్కజొన్న చేనులో విగతజీవిగా కనిపించడం పలు అనుమానాలకు దారి తీస్తుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం శనివారం మధ్యాహ్నం ఇంటి నుండి వెళ్లిన మాదాల వెంకన్న సాయంత్రం అయినా ఇంటికి రాకపోయేసరికి ఆరోజు రాత్రి ఆదివారం రోజు తమ దూరపు బంధువులకు ఫోన్ చేసి తెలుసుకోగా వారుకూడా తమ వద్దకు రాలేదని తెలపగా సోమవారం మండలంలోని పోలీస్ స్టేషన్ కు వెళ్లి మిస్సింగ్ కేస్ నమోదు చేసి సీసీటీవీ ఫుటేజ్ చెక్ చేసి మొబైల్ సిగ్నల్ చెక్ చేయగా టవర్ అందుబాటులో మొబైల్ స్విచ్ ఆఫ్ అయినట్టుగా తెలిపారు. మంగళవారం ఉదయం కన్నాయిగూడెం నరసాపురం గ్రామస్థులకు విషయం వివరించి గాలింపు చేపట్టారు సమీపంలోని మల్లన్న వాగు నర్సాపురం మధ్యలో ఉన్న మొక్కజొన్న చేనులో అనుమానాస్పదంగా వికతజీవిగా పడిఉన్న మాదాల వెంకన్న మృతదేహాన్ని చూసిన స్థానికులు కుటుంబ సభ్యులకు స్థానిక పోలీస్ స్టేషన్ కు తెలియజేశారు.గుండాల సిఐ తిరుపతి, మృతదేహాన్ని పంచనామా చేపించి కేసు ధర్యాప్తు చేస్తున్నామన్నారు.





# జర్నలిస్ట్ సత్యనందం,పెంటులను పరామర్శించిన సిపిఎం నాయకులు

**బోనకల్,మార్చి17,(డీడీ9 వార్త):**

మండల పరిధిలో గోవిందపురం గ్రామానికి చెందిన బోనకల్ మండలం రిపోర్టర్ మంద సత్యానందంను పెంట్ సాహెబ్ లను పెద్దబీరవల్లి సిపిఎం సీనియర్ నాయకులు చింతల చెరువు కోటేశ్వరరావు,సిపిఎం మధిర డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు వారి ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు,త్వరగా కోలుకోవాలని ఆశాభావం వ్యక్తం చేశారు.పరామర్శించిన వారిలో సీపిఎం సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ మాదినేని నారాయణ,సర్పంచ్ మందా కరుణ,ఉప సర్పంచ్ కారంగుల చంద్రయ్య,ఎక్స్ ఎంపిటిసి జొన్నలగడ్డ సునీత,నల్లమోతు వాణి,ఆదూరి అంజమ్మ,పదవ వార్డ్ నెంబర్ ముత్తారపు రవి,ఏసుపోగు బాబు,మంద జాను తదితరులు పాల్గొన్నారు.



## మేడారంలగొర్రెలదుర్మరణంపై...బాద్యులెవరు?!!

- **జాతర పరిసరాల్లో వ్యర్థాలు తొలగించక పోవడం,,,**
- **అధికారుల నిర్లక్ష్యంపై గొర్రెల సంఘం తీవ్రంగా ఆగ్రాహం,,,**
- **మృతిచెందిన గొర్రెలకు పరిహా రం చెల్లించాలె,,,**
- **ఇప్పుడు గొర్రెలైనయి మరొక రోజు పశువులైతయి,,**

**ఏటూరునాగారం క్రైం డిడి9 వార్త మార్చి 17**

మేడారంలో వ్యర్థపదార్థాలు తిని దుర్మరణం పాల్పడంపై యాదవసంఘం మండీపడ్డారు,,మేడారం ఏరియాకు గొర్రేలను మేపెందుకు వచ్చిపొలాల్లో మకాంవేశారని, మేతమేసిన గొర్రెల మందలో 100 కుపైగా వ్యర్థాలుతినగా ఇందులో 100 గొర్రెలు దుర్మరణం చెందాయన్నారు మరొక 50 గొర్రెలు తిన్నవ్యర్థాలు జీర్ణంకాక ఆస్వస్థతకు గూరికావడం జరిగిందని తఆయన ఓకొక్కగొర్రె రూ8వేలనుంచి రూ 10,,,15 వేలరూపాయలు నష్టపోవడం జరిగిందన్నారు అధికారులు భక్తులు తినగా మిగిలినవ్యర్థాలను తొలగించినట్లుయితె ఈసంఘటన జరిగి ఉండేది కాదన్నారు ఇప్పుడు గొర్లుమృతిచెందాయి మరొకరోజు స్థానికులకు చుట్టుపక్కల గ్రామాలలోని పశువులు మృత్యువాత పడొచ్చుకథా ఇలాగెనిర్లక్షంగా ఉంటారా? అని గొర్లసంఘం ప్రశ్నించకరు నిర్లక్షంగక వ్యవహరించిన అధికారులపై చర్యలుతీసుకుని గొర్రెల యజమానులకు నష్టపరిహారం చెల్లించాలని ములుగుజిల్లా యుదవసంఘం డిమాండ్ చేసింది అన్ని మండలాలకు చెందిన యాదవసంఘం ఈదుర్ఘటనపై స్పందించాలని కోరారు..



# ఆశలపల్లకిలో ఆశాలు...!!

- **ఊడిగంచేపిస్తున్నారని కేంద్ర రాష్ట్రప్రభుత్వాలపై ద్వజం,,**
- **మా జీ(వి)తాలతో చెలగాటం ఆడితె పుట్టగతులు ఉండవు,**
- **ములుగుకలెక్టర్ కార్యాలయం ఎదుట బైటాయించిన ఆశాలు**
- **మద్దతుపలికిన సి ఐ టి యు రాష్ట,జిల్లాకమిటిలు,,,**
- **టెంటేసి ఆందొళనకు దిగిన ఆశావర్కర్లు,,,,**
- **ఆడబిడ్డలను ఏడిపిస్తె మా ఉసురుతగిలి ఊరిపోతారు,,**

**ఏటూరునాగారంక్రైం డిడి9 వార్త మార్చి 17**






దీర్ఘకాలికంగా నెలకున్న సమస్యలపై జిల్లాలోని ఆశా వర్కర్లంతా రోడ్డెక్కారు మారుమూలగ్రామం నుంచి జిల్లాకేంద్రం వరకు ఉన్నటువంటి ఆశావర్కర్లు జీతాలు పెంచాలని తక్కువ డబ్బులిస్తూ ఎక్కువపనులు చేపిస్తూన్నారని ఆరోపించారు మారుమూలగ్రామాల నుంచి జిల్లాకేంద్రానికి చేరుకుని కలెక్టర్ కార్యాలయం ముట్టడికి పూనుకున్నారు ఈవిషయంతెలిసి పోలీసులు అప్రమత్తం అయ్యారు, కలెక్టర్ కార్యాయం ఎదుట టెంటేసి ఆందోళనకు ఉపక్రమించారు, ఆశా వర్కర్లు నినాదాలు చేస్తు నిరసనవ్యక్తం చేశారు పెద్ద ఎత్తున ఆశావర్కర్లు బైఠాయించి దర్నాకు దిగారు

**సి ఐ టి యు ఆద్వర్యంలో ఆందొళన,,,!!**

ఆశాలదర్నా కార్యక్రమానికి జిల్లా సి ఐ టి యు మద్దతుతెలిపారు ఈసందర్బంగా మాట్లాడుతు ఎంతొకాలంగా తక్కువజీతాలతొ పనులుచేస్తున్న ఆశావర్కర్ల సమస్యలను పరిస్కరించకుండా కేంద్ర,,రాష్ట్రప్రభుత్వాలు రోడ్డునపడేయడమె అన్నారు ఆశావర్కర్లప ఆదారపడిన ఎన్నొకుటుంబాలు పస్తులు ఉండవలసి వస్తుందన్నారు గ్రామంలో ప్రతీపనికి ఆశాలతొ సేవలుచేయించుకుంటారు కానిజీతాలు పెంచాలనె చిత్తశుద్ది చూపడంలేదన్నారు నెలకు బారీగా జీతాలు తీసుకునె ఉద్యోగులు సమయం లేకుండా విధులకు వస్తారు కాని అతితక్కువ జీతాలు తీసుకునె వీల్లు ఉదయం పొద్దున్నె వెల్లి ఎదెక్కడి న్యాయమని అడిగితె జీతాలు ఆపడం ఇబ్బందులు పెట్టడం చోటుచేసుకుంటుంది ఆశావర్కర్ల న్యాయమైన సమస్యలను పరిస్కరించాలని డిమాండ్ చేశారు జీవితాలను పెంచకపోతె వీల్లు ఉసురుతగిలి ఉడిపోతారని శాపనార్థాలు పెట్టారు,,

## రాష్ట్ర స్థాయి అబాకస్ పోటీలలో సేజ్ హై స్కూల్ విద్యార్థుల ప్రతిభా ప్రదర్శన



**జనగామ,మార్చి 17(డిడి 9 వార్త) బ్యూరో**

జనగామ: జిల్లాలోని సేజ్ హై స్కూల్ విద్యార్థులు రాష్ట్ర స్థాయి అబాకస్ పోటీలలో విశేష ప్రతిభ కనబరిచి ఘన విజయం సాధించారు. వరంగల్‌లోని సిల్వర్ క్రౌన్ హై స్కూల్‌లో నిర్వహించిన ఈ పోటీలలో పలు విభాగాల్లో పాల్గొన్న విద్యార్థులు తమ గణిత నైపుణ్యాన్ని అద్భుతంగా ప్రదర్శించి ప్రతిభ చాటుకున్నారు. పోటీలలో భాగంగా వి. రేమానిక (5వ తరగతి), వి. ఇషిత (3వ తరగతి), ఎం. ప్రణీత్ (2వ తరగతి) ప్రథమ బహుమతులు సాధించగా, ఎం.డి. సల్మా (3వ తరగతి) ద్వితీయ బహుమతి, సి.హెచ్. రష్మిక (2వ తరగతి) తృతీయ బహుమతి పొందారు. విద్యార్థుల ఈ విజయంతో పాఠశాల ప్రతిష్ట మరింత పెరిగింది. విజేతలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు వాదిరెడ్డి రోహన్ రెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థుల కృషి, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం ఫలితంగానే ఈ విజయాలు సాధ్యమయ్యాయని పేర్కొన్నారు. ముఖ్యంగా అబాకస్ ఉపాధ్యాయురాలు దివ్య అందించిన శిక్షణ కీలక పాత్ర పోషించిందన్నారు.






## అద్వీక్ మ్యూజిక్ ఛానల్ &లోగో ఆవిష్కరణ

**హైదరాబాద్ మార్చి 17,(డిడి9 వార్త):**

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టూరిజం అండ్ హాస్పిటాలిటీ మేనేజ్‌మెంట్ (నిథం ) విద్యార్థిని కొత్తకోట విజయలక్ష్మి ఆధ్వర్యంలో అద్వీక్ మ్యూజిక్ ఛానల్ మరియు దాని అధికారిక లోగోను అధ్యాపకుల సమక్షంలో ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం సాంప్రదాయబద్ధంగా నిర్వహించబడగా, విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొని విజయలక్ష్మిని అభినందించారు. సంగీత రంగంలో కొత్త ఆవిష్కరణలకు నాంది పలికేలా ఈ ఛానల్ ప్రారంభం కావడం విశేషం. ఈ సందర్భంగా తొలి ప్రాజెక్ట్‌గా "ప్రొడక్షన్ నెం.1 - నువ్వంటే ప్రాణం నాకేనా"**ను అధికారికంగా ప్రకటించారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా నూతన ప్రతిభకు వేదిక కల్పిస్తూ, వినూత్న సంగీత కంటెంట్‌ను ప్రేక్షకులకు అందించాలనే లక్ష్యాన్ని నిర్వాహకులు వెల్లడించారు. ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ, తనకు మార్గదర్శకులైన గురువులకు కృతజ్ఞతలు తెలియజేశారు. నాణ్యమైన, సృజనాత్మక సంగీతాన్ని అందించడం ద్వారా ప్రేక్షకుల మనసుల్లో ప్రత్యేక స్థానం సంపాదించాలనేది తన ఆశయమని పేర్కొన్నారు. అద్వీక్ మ్యూజిక్ ఛానల్ ప్రారంభం సంగీత రంగంలో కొత్త ఉత్సాహాన్ని నింపుతుందని, భవిష్యత్తులో మరిన్ని వినూత్న ప్రాజెక్టులతో ముందుకు సాగుతామని నిర్వాహకులు తెలిపారు.

## రూ. 9 లక్షల విలువైన కొకైన్, ఓజీ కుష్ సీజ్

- **సుచిత్ర సర్కిల్, హస్మత్‌పేట ప్రాంతాల్లో ఎక్సైజ్ దాడులు**
- **76.77 గ్రాముల కొకైన్, 260 గ్రా. ఓజీ కుష్ గంజాయి స్వాధీనం**
- **టెలిగ్రామ్ యాప్ ద్వారా డ్రగ్స్ దందా సాగిస్తున్న వైనం వెల్లడి**

**తెలంగాణ బ్యూరో మార్చి 17,(డిడి9 వార్త):**

వేర్వేరు చోట్ల దాడులు జరిపిన ఎక్సైజ్ అధికారులు రూ. 9 లక్షలు విలువ చేసే కొకైన్, ఓజీ కుష్ గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఎక్సైజ్ సూపరిండింటెంట్ షేక్ ఫయాజుద్దీన్ తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. సుచిత్ర సర్కిల్ వద్ద రూట్ వాచ్ జరిపిన ఎక్సైజ్ పోలీసులు కారులో కొకైన్ తరలిస్తున్న ఇంజోత్ సింగ్ నాగ్ పాల్ అనే వ్యక్తిని అరెస్ట్ చేశారు. అతని నుంచి 76.77 గ్రాముల కొకైన్, కారును స్వాధీనం చేసుకున్నారు. విచారణలో ముంబై డోంబ్రీవాలీ ప్రాంతంలో ఉంటున్న ఓ వ్యక్తి నుంచి తెప్పించుకున్నట్టు నిందితుడు వెల్లడించాడు. ఇక, మన్ ప్రీత్ సింగ్ అనే వ్యక్తి టెలిగ్రామ్ యాప్ ద్వారా ఓజీ కుష్ గంజాయి తెప్పించుకుని అమ్ముతున్నట్టు తెలిసి హస్మత్ పేట డీటీఎఫ్ సీఐ నర్సిరెడ్డి సిబ్బందితో కలిసి పట్టుకున్నారు. అతని నుంచి 260 గ్రాముల ఓజీ కుష్ గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. తమిళనాడు నుంచి దీనిని తెప్పిస్తున్నట్టు నిందితుడు విచారణలో వెల్లడించాడు.

## శేరిలింగంపల్లిలో ఘనంగా ఇఫ్తార్ విందు

- **పాల్గొన్న బీఆర్ఎస్ నేత మారబోయిన రవి యాదవ్**
- **విజయ్ రెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమం**

**శేరిలింగం పల్లి,మార్చి 17,(డిడి9 వార్త)**

పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా నిర్వహించిన ఇఫ్తార్ విందు కార్యక్రమం సామరస్యానికి, సోదరభావానికి ప్రతీకగా నిలిచింది. శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని శ్రీరామ్‌నగర్ డివిజన్‌లో బీఆర్ఎస్ నాయకులు విజయ్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మరబోయిన రవి యాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన ముస్లిం సోదరులతో పాటు స్థానిక యువతతో కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఉపవాస దీక్ష అనంతరం అందరూ కలసి ప్రార్థనలు చేసి, పరస్పర శుభాకాంక్షలు తెలుపుకోవడం కార్యక్రమానికి ప్రత్యేకతను చేకూర్చింది. ఈ సందర్భంగా మరబోయిన రవి యాదవ్ మాట్లాడుతూ, "గంగాజమునా తహజీబ్ మన సంస్కృతికి ప్రతిబింబం. రంజాన్ మాసం శాంతి, సహనం, దాతృత్వానికి ప్రతీక. ఈ పవిత్ర సమయంలో మనందరం కలసి కట్టుగా ఉండి సోదరభావాన్ని మరింత బలపరచుకోవాలి," అని అన్నారు. ఇఫ్తార్ విందు కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, స్థానికులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మత భేదాలు లేకుండా అందరూ ఒకే వేదికపై కలవడం ఈ కార్యక్రమానికి ప్రత్యేక గుర్తింపును తెచ్చింది.

